

# శ్రీరామావతారంలో పర్ణశాల రామయ్య

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 20, డిసెంబర్ 2023 16 పేజీలు

16వ పేజీలో...



# భద్రాద్రిగిరీషుడికి భక్తుల నీరాజనం

**నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య**

**తన్మయత్వంతో మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**నేడు బలరామవతారంలో దర్శనమివ్వనున్న రాముడు**



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి మంగళవారం దశవతారాలలోని ఏడవ అవతారమైన నిజరూప వతారం (శ్రీరామ వతారం)లో భక్తులకు దర్శనమిచ్చి పరవశింపజేశారు.

## రైతుబంధులో మార్పులకు..

# కసరత్తు

2లో..




**పరిమితి విధింపు యోచన**

**వానాకాలం నుండి అమలుకు చర్యలు**

**ప్రభాతవార్త, ఖమ్మం :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పెట్టుబడి పథకంలో మార్పులు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి పెట్టుబడి సాయం ఇంత వరకు అందలేదు. కొన్ని చోట్ల ఎకరం భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ అయినట్లు సమాచారం. మిగిలిన రైతులకు పెట్టుబడి సాయం పైకం ఖాతాల్లో జమ అయిన దాఖలాలు కనిపించడం లేదు. యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో పెట్టుబడి సాయానికి రైతాంగం ఎదురుచూస్తుంది. ప్రభుత్వం మాత్రం రైతుబంధు పెట్టుబడి పథకంలో మార్పులు చేసేందుకు గాను చర్యలు చేపట్టింది.



# బెల్ట్ తీసేనా..?

2లో..

**బెల్టుషాపులకు చెక్ పట్టనున్న ప్రభుత్వం**

**హామీ అమలుకై చర్యలు**

**కార్యాచరణపై దృష్టిసారించిన అధికారులు**

ప్రభాతవార్త, కొత్తగూడెం

గ్రామాలు, పట్టణాల్లో బెల్టుషాపులు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ షాపులు యధేచ్ఛగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి ఆదాయ మార్గాలను కల్పిస్తున్నప్పటికీ కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టుషాపులకు చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతుంది. సంబంధిత శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో బెల్టుషాపులను బంద్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు దృష్టిసారించారు. కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే బెల్టుషాపులను రద్దు చేస్తామని పేర్కొంది.

# ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

**226 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**ఇప్పటికే 18,505 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వెల్లడి**



16వ పేజీలో...



9వ పేజీలో...

## బాలికల సాధికారతపై అవగాహనా సదస్సు



9వ పేజీలో...

## అమ్మవారిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు

# రైతుబంధులో మార్పులకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో పరిమితి విధించి పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చర్చించిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో రైతుబంధు పెట్టుబడి పథకాన్ని ప్రవేశపెట్టింది. 2018-19 బడ్జెట్‌లో నిధులు కేటాయించి పథకాన్ని కొనసాగించిన సంగతి తెలిసిందే. పథకం ప్రారంభంలో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఆ తరువాత ఎకరానికి రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద రైతులకు అందజేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సన్న, చిన్నకారు రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటుంది. ఐదు ఎకరాలా, పది ఎకరాలా పరిమితి విధించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో ఎకరం భూమి ఉన్న రైతుల నుండి మొదలుకుని వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు, రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్న వారికి ఈ పథకాన్ని వర్తింజేస్తుండడంతో ప్రభుత్వంపై భారం పడుతుంది. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంగతి తెలిసిందే. రైతుబంధు పథకంలో మార్పులు చేస్తే కొంత మేరకు ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. ఇతర పథకాలకు మిగిలిన బడ్జెట్‌ను సర్దుబాటు చేయవచ్చనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఈ దిశలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చర్చించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎక్కువ సంఖ్యలో భూములు ఉన్న వారికి ధనవంతులకు ఎందుకు ఈ పథకాన్ని వర్తింపజేయాలనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సదరు పైకాన్ని కూడా పరిమితి విధించి ఐదెకరాలు, పది ఎకరాలు ఉన్న వారికి ఇవ్వాలా అనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. స్పష్టత వస్తే తప్ప పథకం ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు. ఆదాయ పన్ను చెల్లిస్తున్న రెండు, మూడు ఎకరాలు ఉన్న వారికి సైతం రైతుబంధు వర్తింపజేయకూడదని ప్రభుత్వం యోచిస్తున న్నట్లు సమాచారం. ఈ యాసంగి నుండి అమలు చేస్తారా వచ్చే వానాకాలం సీజన్ నుండి అమలులోకి తీసుకువస్తారా అనే విషయమై ప్రభుత వ్ం నుండి స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో ఐదెకరాల్లోపు ఉన్న రైతులు ఎక్కువ శాతం ఉన్నారు. గత లెక్కలను పరిశీలిస్తే ఎక్కువ సంఖ్యలో ఎకరం లోపు రైతులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఐదెకరాల్లోపు పరిమితి విధిస్తే అర్హులకు పథకం వర్తింపజేయవచ్చని ప్రభుత్వం భావిస్తూ కసరత్తు చేస్తుంది. స్పష్టత రావడానికి సమయం పట్టే అవకాశం లేకపోలేదు. ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే రైతుల నుండి వ్యతిరేకత వస్తుందేమోనని ప్రభుత్వం భావిస్తుంది. మరో వైపు ఐదెకరాల్లోపు ఉన్న రైతులు 90 శాతం వరకు రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో పెద్దగా ఇబ్బంది ఉండదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతుల నుండి వ్యతిరేకత వస్తే రాజకీయంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆచూతూచి అడుగులు వేస్తుంది. ఇక నుండి ఎన్నికల సీజన్. స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రైతుబంధు విషయంలో తీసుకునే నిర్ణయం విమర్శలకు తావివ్వకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రతిపక్ష నాయకులు మాత్రం రైతుబంధు పథకాన్ని కొనసాగించాలని, పరిమితులు విధించవద్దని ఇప్పటికే డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులైనా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడంపై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా వ్యవసాయ బోర్లు, బావులు, చెరువుల కింద యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు నాట్లు కూడా వేశారు. సాగర్ ఎడమ కాలువ కింద నాట్లు వేయడం నిలిపివేశారు. సాగర్ నీరు విడుదల చేయకపోతే నష్టపోతామనే ఉద్దేశ్యంతో రైతులు భూములను బీళ్లుగా ఉంచారు. యాసంగి వరి సాగు చేస్తున్న రైతులు పెట్టుబడి సాయానికై ఎదురుచూస్తున్నారు. వానాకాలంలో కూడా తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆశించిన పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ యాసంగిలో కూడా పరిస్థితులు అనుకూలించకపోవడంతో కొందరు రైతులు భూములను బీళ్లుగానే ఉంచారు. ఈ ఏడాది రైతులకు కలిసిరాని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ రైతుబంధు అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# బెల్టు తెగేనా?

మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు గాను బెల్టుషాపుల మూసివేతపై ముఖ్యమంత్రి దృష్టిసారించారు. ఈ క్రమంలోనే ఒక్కొక్క హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనలో దూకుడు పెంచింది.

మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయకపోతే ప్రజల ను ండి వ్యతిరేకత వస్తుందేమోననే ఉద్దేశ్యంతో ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంది. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామంలో తక్కువలో తక్కువగా ఐదు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో 10 వరకు బెల్టు షాపులు ఉన్నాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో బెల్టుషాపులు ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంటుంది. గ్రామపంచాయితీలకు అనుబంధ గ్రామాల్లో సైతం బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఈ షాపులతో పలు సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో ప్రభుత్వం క్లోజ్ చేసే దిశగా కసరత్తు చేస్తుంది. ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారుగా కోట్లల్లో ఆదాయం వస్తుంది. వీటిని మూసివేస్తే ఆదాయం తగేగ అవకాశం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు బెల్టు షాపులను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుకు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో మందుల బాబులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో పలు కుటుంబాల్లో సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. అంతే కాకుండా గ్రామాల్లో గొడవలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం ప్రతి మండల కేంద్రంలో రెండు నుండి మూడు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రాల నుండే మద్యాన్ని తీసుకుపోయే అవకాశం ఉన్నందున గ్రామాల్లో బెల్టుషాపులు ఎందుకని ప్రభుత్వం భావిస్తుంది. ఈ షాపుల నిర్వహణతో గ్రామాల్లో కొంత మందికి ఉపాధి దొరుకుతున్నప్పటికీ నిబంధనలకు వ్యతిరేకమని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే వారు మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి కొనుగోలు చేసుకుని వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం బెల్టుషాపులను రద్దు చేసే విషయంలో గట్టి పట్టుదలతో ఉంది. బెల్టుషాపుల పేరుతో గ్రామాల్లో సిట్టింగ్‌లు కూడా ఏర్పాటు చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మద్యం విపరీతమైన అమ్మకాలతో కల్లు గీత వృత్తి ఆదరణ కోల్పోతుంది. గీత కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే చాలా చోట్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కొందరు గీత కార్మికులు కల్లు గీత వృత్తినే నిలిపివేశారు. ఒకప్పుడు కల్లు గీత వృత్తికి ఎంతో ఆదరణ ఉండేది. రాను రాను తగ్గిపోతుండడంతో గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన మద్యం దుకాణాలు ప్రస్తుతం మండల కేంద్రాలకు విస్తరించడం, ఆ తరువాత గ్రామాల్లో బెల్టు షాపులు వెలవడం, మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరగడం, సమస్యలు ఉత్పన్నం కావడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం గ్రామాల్లో బెల్టుషాపుల రద్దే లక్ష్యంగా నిర్ణయించింది. ఇక మద్యం దుకాణాలు మండల కేంద్రాలు, పట్టణాలు, నగరాలకే పరిమితం కానున్నాయి. రెండు, మూడు రోజుల్లో బెల్టుషాపుల బంద్ విషయంలో కార్యాచరణ ప్రకటించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.

# కళ్లేపల్లి మైసమ్మ వద్ద మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 19:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా అనుముల గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం కళ్లేపల్లి మైసమ్మ వద్ద తమ మొక్కును తీర్చుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రా రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు పిల్లి అంజనేయులు, మజ్జిగపు అశోక్‌రెడ్డి, డీలర్ సైదులు అధ్వర్యంలో కళ్లేపల్లి మైసమ్మ వద్ద పొట్టేలును ఏటగా సమర్పించి మొక్కును తీర్చుకున్నారు. కార్యక్రమంలో జూపల్లి శ్రీనివాస్, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, అనంతరెడ్డి, చరంబడ రాజు, మేకల నాగిరెడ్డి, గోర్ల ఈదయయ, తూటిపల్లి శివ, బాలకృష్ణ, జూపల్లి కోటేష్, కమమనంపాటి కోటేష్, పిల్లి నరేష్, సింగారపు నగేష్, పోలే మధుసూదన్, రాంబాబు, జూపల్లి యాదయ్య, అంజిరెడ్డి, బక్కతట్ట శ్రీను, పవన్, నాగరాజు, యాదగిరి, సైదులు, యాదయ్య, రజిని, సాయి, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*గరిడేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి లక్ష్మి నర్సయ్య(55) తన పొలం వద్ద మంగళ వారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. తన పొలం వద్ద వరాలకు మందు కొట్టేందుకు వెళ్లిన లక్ష్మినర్స య్య మోటర్ పనిచేయడం లేదని దానికి ఉన్న కేబుల్ వైర్‌ను పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. చనిపోయిన లక్ష్మినర్సయ్యకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. పొలంలో పనికోసం వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. లక్ష్మినర్సయ్య చనిపోవటంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# సమస్యల వలలో గట్టుప్పల నూతన మండలం

## ...ఫార్మాకంపెనీ రద్దు చేయాలి

## ...కర్నాటి మల్లేశం

*చండూరు/గట్టుప్పల,19డిసెంబర్,ప్రభాతవార్త:*



ఫార్మాకంపెనీ రద్దు చేయాలని సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.సమస్యలతో ధర్నాలు, ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో గత ప్రభుత్వం నూతన మండలం ఏర్పాటు చేసిందని ,ఏర్పాటు అయిన నాటినుండి తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవం నుండి కార్యాలయం సాఫీగా సాగుతున్నప్పటికీ సిబ్బంది కొరత, భూ సమస్యలు ఉన్నాయని,ఇంకా మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.అదేవిదంగా పోలీస్ స్టేషన్‌లో సైతం సిబ్బంది కొరత, మండల వ్యాప్తంగా లింకురోడ్డు, నామాపురం రోడ్డు తదితర సమస్యలు మండల వ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. గ్రామ పరిధిలో ఫార్మా కంపెనీని స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి తక్షణం రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా మండలంలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కర్నాటి మల్లేశం కోరారు.

# అనురాగ్‌లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహణ

*అనంతగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో హైద్రాబాద్‌కు చెందిన హైకీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కొరకు మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పూజిత, వినయ్‌కుమార్, ఫర్వీజ్ ఇర్ఫాన్, క్లస్టర్ మేనేజర్లు ఈ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ తమ కంపెనీ ఐటి, ట్రైనింగ్ బిజినెస్ డెవలపర్లుగా రాణిస్తున్నామన్నారు. ఈ డ్రైవ్‌లో సుమారు 270 మంది బిటెక్, ఎంబిఎ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 120 మంది హెచ్ఆర్ రౌండ్‌కు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. చివరగా 26 మంది ఎంపిక చేశామని తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ. 8 లక్షలు, తమ కోర్సు పూర్తి అయిన తరువాత వీరు విధుల్లో చేరాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ నియామక పత్రం అందుకున్న క్రమశిక్షణతో పనిచేసి ఉజ్వల భవిష్యత్‌ను అనుభవించాలన్నారు. సెలెక్టు కాని వారు సెలెక్టు అయిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మున్ముందు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీపీవో విద్యాసాగర్ పర్యవేక్షించారు.

# పథకాల అమలలో పారదర్శకత చూపాలి

## - హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి-గిరిజనేతరలకు అటవీ హక్కులు కల్పించాలి సీపీఎం



కారేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకరత చూపాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలో మండల కమిటీ సమావేశం రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వం పథకాల అమలులో చేసిన తప్పిదాల మూలంగా తగిన మూల్యం చెల్లించుకుందన్నారు. పాత ప్రభుత్వం పథకాలను అర్హులకు కాకుండా పైరవీకారులు, డబ్బులిచ్చిన వారికి ఇవ్వటంతో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. పథకాల అమలులో పారదర్శతకు గ్రామసభల ద్వారా అర్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. గత ప్రభుత్వం అందరికి అటవీ హక్కులు కల్పిస్తామని పోడు సర్వే చేశారని, అమలులు గిరిజన నేతరులకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. గిరిజనులకు సైతం సాగు చేసినంత పోడు భూమికి హక్కులు కల్పించబడలేదన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కే. నాగేశ్వరరావే మాట్లాడుతూ ఎన్నికలలో ఆరు హామీలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అములు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. హామీలు విస్మరిస్తే పోరాటాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంకు ప్రజా పోరాటాలే ప్రత్యామ్నాయమన్నారు. ఈ దిశగా సీపీఎం ప్రయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బస్సీలాల్, సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దారావత్ సైదులు, ముండ్ల ఏకాండరం, పాసిన్ని నాగేశ్వరరావు, కుర్సం శ్రీను, మాలోత్ రాంకోటి, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు విద్యార్థుల ఎంపిక




కారేపల్లి,డిసెంబర్ 19, ప్రభాతవార్త : ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలకు జరిగిన ఆటల పోటీలలో మండల పరిధిలోని ఏజెహెచ్ఎస్ గేట్ కారేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిడబ్ల్యూ ఏహెచ్ఎస్ కిన్నెరసానిలో ఇటీవల జరిగిన ఆటల పోటీలలో గేట్ కారేపల్లి ఏజెహెచఎస్ ఆశ్రమ పాఠశాల సీనియర్, జూనియర్ విభాగాలలో అత్యధిక పథకాలను సాధించారు. సీనియర్, నాలుగు పథకాలను సాధించగా, జూనియర్ విభాగంలో అత్యధికంగా 10 పథకాలను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. ఈ పాఠశాల నుండి ఏకంగా 16 మంది విద్యార్థులు స్టేట్ లెవెల్ లో సెలెక్ట్ అయ్యి, రాష్ట్రస్థాయిలో ఆడనున్నారని ప్రిన్సిపల్, పిఈటి సుష్మిత, పిడి సీతారాములు సంతోషాన్ని వ్యక్తపరచారు.

## కాంగ్రెస్ శ్రేణులను కలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం మండల కేంద్రమైన కల్లూరులోగల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలుసుకున్నారు. ఎమ్మెల్యే రాగమయి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మధురబాయి అంతిమ యాత్రలో పాల్గొన్న సండ్ర



పెనుబల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ని మండాలపాడు గ్రామా నికి చెందిన సీనియర్ నాయ కులు, మాజీ మం డల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సోమరాజు శివరాం ప్రసాద్ (రామప్ప) మాతృమూర్తి, మండాలపాడు గ్రామ మాజీ సర్పంచ్ సోమరాజు మధురబాయి మృతిచెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మధురబాయి పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మధురబాయి అంతిమ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను ట్రేస్ చేసిన పోలీస్‌లు

తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఆరు నెలల క్రితం తల్లాడకు చెందిన నాగపురి ప్రభాకర్ ప్రయాణిస్తున్న సమయంలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయమై తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న తల్లాడ ఎస్సై పి. సురేష్ నూతన సాంకేతిక ద్వారా సిఈఐఆర్ పోగొట్టుకున్న ఫోన్‌ను ట్రేస్ చేసి మంగళవారం ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న ఫోన్ దొరకటం పట్ల ప్రభాకర్ ఎస్సై, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తేజశ్రీ కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర

తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని తెలగవరం గ్రామ సర్పంచ్ తేళ్ళూరి కృష్ణయ్య మనుమరాలు తేజ శ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం తేజ శ్రీ కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మువ్వా మురళి, కేతినేని చలపతిరావు, తేళ్ళూరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## కుట్టు మిషన్‌ల పంపిణి



కారేపల్లి,డిసెంబర్ 19, ప్రభాతవార్త : సహాయం చేయాలని ఆలోచన వచ్చిన తక్షణమే తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఎన్నో కుటుంబాలకు చేయూతనిస్తూ సేవ తత్వమే పరమావధిగా పలువురు మన్ననలను చూరగొంటున్న ఎస్ఐ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సింగరేణి మండల పరిధిలో ని పేరుపల్లి గ్రామానికి చెందిన 6 గురు కుట్టు శిక్షణ పొందిన నిరుపేదమహిళలకు కారేపల్లి పోలీసుల అధ్వర్యములో మంగళవారం జరిగిన కార్యక్రమములో కుట్టు మిషన్ లు అందచేశారు... ప్రవాస భారతీయుడు దుర్గ రాజ్ కుమార్ సహకారంతో ఈ మిషన్ లు అందచేశారు ఈ సందర్భముగా సింగరేణి సి ఐ బి తిరపతి రెడ్డి, కారేపల్లి ఎస్ ఐ పుష్పాల రామారావు మాట్లడుతూ నిరుపేద మహిళల ఆర్థిక స్వావలంభనకు, కుట్టు మిషన్ ద్వారా ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకోవడానికి ఉపయోగ పడుతుందని, ఇటువంటి మంచి కార్యక్రమానికి ఆర్థికంగా తోడ్పాటునందించిన ఎన్నారై రాజ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.. కుట్టు శిక్షణ పొందిన ఇతర పహిళలకు కుడా త్వరలోనే మిషన్ లు అందించేందుకు వివిద స్వచంద సంస్థల సహకారంతో అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపాడు ఈ కార్యాక్రమములో గ్రామ సర్పంచి అజ్మీర నాగేశ్వర్ రావు, వైస్ ఎం పి పి రావూరి శ్రీనివాస రావు మండల కాంగ్రెస్ నాయకులూ మల్లెల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి,డిసెంబర్ 19, ప్రభాతవార్త : రాష్ట్ర సమాచార,రెవెన్యూ,గృహ నిర్మాణశాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కారేపల్లి వార్డు సభ్యులు టంటం వెంకన్న, మిత్ర బృందం ఆదివారం కలిసిపుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. హోలియ దాసరి సంఘం అధ్యక్షులు సమ్మయ్య, తదితరులు టంటం వెంకన్న ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. పొంగలేటి సీనన్న ఆధ్వర్యంలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వెంకన్న తెలిపారు. త్వరలోనే ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు పరుస్తామని, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను అందివ్వనున్నట్లు తెలిపారున్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కార్యక్రమం

కల్లూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కల్లూరులో మంగళవారం ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో పోలీస్ గ్రామాలలో సమస్యలు, వివాదాలు వెంటనే స్పందించి పోలీస్‌లకు సమాచారం అందించే విధానం గంజాయి, గుడుండా లాంటి వాటిపై సమాచారం అందించే విధానంపై కల్లూరు ఎస్సై రఘు ఆధ్వర్యంలో అవగాహన సాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పొదెం వీరయ్యను అధిష్టానం గుర్తించాలి

## -ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదివిని ఇవ్వాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా పనిచేసి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసి, పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న టీపీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదివిని ఇవ్వాలని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లక్ష్మీనగరం గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా లంక శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీని విడకుండా ప్రజల పక్షన ఉండి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాడిన వ్యక్తి పొదెం వీరయ్య అని, పార్టీ కష్టకాలంలో కూడా పార్టీ అభివృద్ధికి పనిచేసి నిజాయితీకి నిలబడ్డ వ్యక్తి ఆయన కొనియాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని పొదెం వీరయ్యకు ఉన్నత పదివిని ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



నాయకులు భైరెడ్డి సీతారామారావు, అంజుపాక సర్పంచ్ నాగేంద్రబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి చంటిబాబు, వరస చిన్నరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### -పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి: పర్ణశాల సర్పంచ్

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కన్నతల్లి లాంటి పార్టీకి అండగా ఉండి బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదివిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇవ్వాలని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అనూహ్య రీతిలో ఓటమి పాలైన పొదెం వీరయ్యకు ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనకు అండగా ఉండాలని ఆమె కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

### -పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న పొదెం వీరయ్యకు పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడు అయిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఆయనకు అండగా నిలవాలని, మంత్రి పదివిని ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కనుబుద్ది దేవ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి నీతి నిజాయితీగా పార్టీ కోసం పనిచేసిన నాయకుడు పొదెం వీరయ్య అని ఆయన కొనియాడారు.

## -మద్యం మత్తులో యువకుల హల్చల్

### -పోలీస్ అధికారుల విధులకు ఆటంకం

### -కేసు నమోదు చేసిన పోలీసులు

భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:



మద్యం మత్తులో స్థానిక అంబేద్కర్ సెంటర్ జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో విధుల్లో భాగంగా అటుగా వచ్చిన ఎస్ఐ విఎన్‌రావు తన సిబ్బందితో అక్కడికి చేరుకొని పుట్టినరోజు వేడుకలో ఎదుటివారిని ఇబ్బందులకు గురిచేసేలా ఉండకూడదని, తక్షణమే ఇక్కడనుంచి వెళ్లి పోవాలని చెప్పడంతో మద్యంమత్తులో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వారిని స్టేషన్‌కు తరలించి ఎనిమిది మందిపైన కేసు నమోదు చేసారు. ఇదిలా ఉండగా సీఐ నాగరాజు శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్ధరాత్రుళ్ల కేక్ కటింగ్, బైక్ ర్యాలీలు చేసి మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.

## మిషన్ భగీరథ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని ఉన్న గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందిస్తున్న ప్రధాన పైపులైన్ మరమ్మత్తులకు గురి కావడంతో మంచి నీటి సరఫరా నిలిచిపోయింది. మరమ్మత్తు పనులను తిరిగి నిర్వహించి త్వరితగతిన మండల ప్రజలకు త్రాగునీరు అందించాలని మిషన్ భగీరథ డీఈ ఏసుబాబు సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామ సమీపంలో జరుగుతున్న మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ మరమ్మత్తు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మరమ్మత్తు పనులపై తగు సూచనలను సిబ్బందికి తెలిపారు. కొన్ని రోజుల్లో ముక్కోటి పర్వదినం రానున్నందున త్వరితగతిన ప్రధాన పైప్ లైన్ లీకేజీ పనులను పూర్తి చేయాలని మండల ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడకుండా నీటి సరఫరాను పునర్వద్ధించాలని గుత్తేదారుడు, సిబ్బందిని ఆదేశించారు. రెండు రోజుల పాటు మరమ్మత్తులు జరుగుతాయని, తర్వాత మంచినీటి సరఫరాను పునరావృద్ధిరిస్తామని ఆయన తెలిపారు.



## శ్రీ ముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మౌనిక, దివ్యశ్రీ, పోతుల సాయిరాం, మధురి, వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన పట్టు చీరతో అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్ర ముగ్దులను చేసిన హనుమాన్ చాలీసా పారాయణం

దుమ్ముగూడెం ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మచార్య తీలక నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్స వాలలో భాగంగా శ్రీరామ అవతారం పురస్కరించుకొని భద్రాచలం మిథిల స్టేడియం నందు మంగళవారం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమంలో భద్రాచలానికి చెందిన స్వరాగ సూధ భజన బృందం వారిచే నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం భక్తులను మంత్ర ముగ్దులను చేసింది. స్వరరాగ సుధ భజన బృందం వారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ రామ రక్ష సూత్రం, హనుమాన్ చాలీసా 11 పార్యాలు పారాయణం, గోవింద నామాలు, శ్రీ మద్రామాయణం నందు బాల ఖండ గేయా కావ్యలను ఆలపించారు. వీరు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం భక్తులను ఆలరించాయి. ఆధ్యాత్మిక పరవసింప చేశాయి. ఈ కార్యక్రమంలో స్వరరాగ సుధ భజన బృందం అధ్యక్షురాలు జువాజీ వరలక్ష్మి, సునీత, మణి, రామలక్ష్మీ, అరుణ, దేవి, జాన్సీ, మాధవి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### -భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ నాగరాజు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరి ఇంటి వద్ద వారరే ప్రశాంతమైన వాతావరణంలోనే వారి వారి పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఫేస్ బుక్, వాట్సాప్‌లలో వచ్చే తప్పుడు ప్రచారాలపై స్పందించరాదన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అర్ధరాత్రి సమయంలో కేక్ కటింగ్ చేసి, బైక్ ర్యాలీలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకున్నామని, పుట్టిన వేడుకల పేరుతో రాత్రి సమయంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడవడం ప్రమాదకరం అని, నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించమని పట్టణ ప్రజల శాంతి భద్రతలే మాకు ముఖ్యం అని తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న 100 రోజుల పని డబ్బులను ఇవ్వాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీ పరిధిలో గల మూడు నెలల 100 రోజుల పని చేశారు. ఇప్పటి వరకు ఆ పైసలు ఇవ్వలేదని, కావున పెండింగ్‌లో ఉన్న మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం పథకం కింద పనిచేసిన ప్రజల డబ్బులను విడుదల చేయాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఏపీవో సాంబశివరావు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ .. ఏమీ పనులు లేక కరువు కాటకంతో అతి వృష్టి అనావృష్టితో ఉన్నటువంటి ప్రజలకు ఆసరాగా ఉంటుదనుకున్నా ఉపాధి హామీ పథకం పని చేసుకుంటే ఆ పని డబ్బులు కూడా ఇంతవరకు రాకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే కలివేరు గ్రామపంచాయతీ ప్రజలకు పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పథకం డబ్బులను విడుదల చేయాలని కోరారు. మండల నాయకులు చిరిగిడి నరేష్, కణితి భానుప్రకాష్, అమిర్, జహా అమినా, హసీనా, సమ్మక్క, రమేష్, సతీష్, షబానా, రిజ్వానా, రవన, భయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టుల ఊపిరి

## మండల విస్తృత స్థాయి సమావేశంలో పాలడుగు

*చింతకాని,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

చింతకాని ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టులకు ఊపిరి లాంటివని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తెలిపారు చింతకాని మండల కేంద్రంలోని సీపీఐ ఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా పాలడుగు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన రూ 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు పెంపు, రేషన్ కార్డులు, పేదవారికి ఇల్లు, ఇళ్ల స్థలాలులు పంపిణీ చేయడంతో పాటు మిగిలిపోయిన పోడు భూముల, పార్ట్ బి సర్వే చేయని భూములను సర్వే చేయించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యలు సమస్యలపై ఇచ్చిన హామీలను సత్వరమే అమలయ్యే విధంగా



చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగడానికి కావాల్సిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని పక్షాల అభిప్రాయాన్ని తీసుకొని రాష్ట్ర అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజలతోనే ఉంటూ ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, నన్నక కృష్ణ మూర్తి, మద్దిన్ని బసవయ్య, కె వీరబాబు, రాచబంటి రాము, మద్దిన్ని బసవయ్య, పంగా గోపయ్య, దేశబోయిన ఉపేందర్, గడ్డం రమణ, పులి యజ్ఞనారాయణ లింగమ్ కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ సెమీ క్రిస్మస్ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా నగర మేయర్ నీరజ**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మంలు పాల్గొన్నారు. ఆటల పోటీలకు గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. హాస్టల్ చిన్నారులకు ప్రత్యేకంగా మేయర్ దంపతులు 25 మందికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల రోజులు పవిత్ర మాసంగా సెమీ క్రిస్టమస్ నుండి క్రిస్టమస్ వరకు ప్రభువు ఏసుక్రీస్తు వారి శాంతి, బైబిల్ గ్రంథం, బోధనలు



వారి యొక్క పుట్టుక విశేషాలను ప్రార్థన రూపంలో జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. లోక రక్షకుడైన యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని, ఫ్రీ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ గ్రీటింగ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈ. రెవ. డాక్టర్ కె. పద్మారావు, బిషప్ పాస్టర్, రెవ. విజయకుమారి పద్మారావు,



జి. ప్రభాకర్‌రావు, డియోసెసన్ కోశాధికారి రెన్ వీ. విశ్వం గ్రూప్/పాస్టోరేట్ చైర్మన్ రెవ. వివియన్ లాజరస్ మినిస్టీరిల్ కమిటీ కన్వీనర్, విశ్వం, ప్రభాకర్, తన్విత, కాలేబ్, సూపరింటెండెంట్, బాయ్స్ హాస్టల్, ఎస్తేర్ సెలీనా, గర్ల్స్ హాస్టల్, బి. ఆక్సాహ ఎయిడెడ్ హై స్కూల్, నోరా పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ సెయింట్ మేరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్స్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలలో రాత్రనక, పగలనక కష్టపడి వీడియో గ్రఫీ చేసిన వీడియో గ్రాఫార్స్ అందరికీ తక్షణమే బకాయిలు చెల్లించాలని ఖమ్మం జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేములురి నాగరాజు దేవర డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగే ఇరవై రోజులు గడుస్తున్న ఇంతవరకు అధికారులు ఎలక్షన్ ఆఫీస్ చుట్టూ తిప్పు కుంటునారని, జాయింట్ కలక్టర్, ఎన్నికల అధికారుల సమక్షంలో కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు ఎనిమిది గంటల షిఫ్ట్‌కు 1500 చొప్పున వెంటనే చెల్లించాలని తెలిపారు. లేనిచో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 5 నియోజకవర్గాలలో



నియోజకవర్గల ఎన్నికల ఇంచార్జులు కమటం రఘు, వీరన్న గౌడ్, బాలాజీ నాయక్, రామారావు, స్వామి, రాము, కనకాచారి, శ్రీకాంత్, యాసిస్, జగదీశ్, రామ్మూర్తి, 21 మండలాల వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ఎంఇవో రత్నమాల తెలిపారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో మహిళా ఏఎన్ఎం ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఇందుకు ఇంటర్ విద్యా అర్హతతో పాటు ఏఎన్ఎం ట్రేనింగ్ పూర్తి చేసి 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన ఇదే మండలానికి చెందిన మహిళా అభ్యర్థినిలు అర్హులు అన్నారు. తాత్కాలిక పద్ధతిలో నియమించే ఈ పోస్టుకు ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కొరకు 9705606134 అలాగే 7702093233 నెంబర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

**చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారు జామున వాహనాల తనిఖీ చేయడం జరిగిందన్నారు. అశోక్‌లేల్యాండ్ మనీ ట్రక్కులో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. వరంగల్‌కు చెందిన ఆవుల నాగరాజు అనే వ్యక్తి 25 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన నాగరాజుపై కేసు నమోదు చేయడం జరిగిందని అట్టి బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.




## ఓటరు నమోదుపై బిఎల్ఓలకు శిక్షణ



*చింతకాని,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

మండల పరిధిలో ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, బిఎల్ఓ యాప్ వంటి విషయాలపై మంగళవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో బి ఎల్ ఓ లు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని తహ సిల్దార్, ఏఈఆర్ఓ అనంతుల రమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటరు నమోదుకై స్పెషల్ సమ్మరీ రివిజన్ 2 ను ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్ల చే శిక్షణ ఇచ్చారు బిఎల్ వోలు తమ ప్రాంతంలోని అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండి ఫారం 6,7,8 పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు తప్పులు లేకుండా ఓటరు జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, మాస్టర్ ట్రైనర్స్ బిఎల్ ఓలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ప్రాపర్టీ ట్యాక్స్ రివిజన్ పిటిషన్స్‌ను క్లియర్ చేయాలి



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

కమీషనర్ మున్సిపల్ కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ రివిజన్ పిటిషన్స్ అన్ని 2 రోజులలో క్లియర్ చేయాలని మున్సిపల్ కమీషనర్ బిల్ కలెక్టర్‌లను ఆదేశించారు. ప్రతి బిల్ కలెక్టర్ టాప్ 200 ప్రాపర్టీ టాక్స్ పేయర్స్‌కి రెడ్ నోటీస్‌ను ఐదు రోజుల్లో ఇవ్వడం కంప్లీట్ చేయాలని, అంతే అండర్ అసెస్మెంట్ ప్రతి బిల్ కలెక్టర్ మినిమం రోజుకి 20 చేయాలని తెలియజేశారు. అంతే వాటర్ ట్యాక్స్ కూడా కలెక్ట్ చేయమని ఆదేశించడం జరిగింది. కలెక్షన్స్ సంబంధించిన ఏదైనా మెటీరియల్ మిషనరీ ప్రాబ్లం ఉన్న సిమ్ కార్డు ప్రాబ్లం ఉన్న ఈ రెండు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పాడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఆర్ఐలు బిల్ కలెక్టర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

నర్సంపేట, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హన్మ కొండలోని తన నివాసంలో పాఖాల హౌజింగ్ సొసైటీ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు పోడేటి అశోక్, ప్రధాన కార్యదర్శి బొందలపాటి రాంకిరణ్, ఉపాధ్యక్షులు రడం శ్రీనివాస్, కోశాధికారి కుండె సురేష్, కార్యవర్గ సభ్యులు మేరుగు మోహన్, అమ్మ రాజు పాల్గొన్నారు.




# శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: తెలంగాణ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కూనంనేని సాంబశివరావును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. తాము తెలంగాణ శెట్టిబలిజ (బీసీ బీ) సామాజిక వర్గానికి చెందిన వారమని, స్వాతంత్య్రం రాకముందు నుంచి తమ తాత ముత్తాలు తెలంగాణలో వచ్చి స్థిరపడి నివసిస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి మా కులస్తులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చి బీసీలుగా గుర్తించి తమ పిల్లలకు బీసీ స్కాలర్‌షిప్, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్, బీసీ సంక్షేమ పథకాలు తదితర ప్రయోజనాలు



ప్రభుత్వం నుంచి పొందేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రా కులాలు అని గత ప్రభుత్వం బీసీ జాబితా నుంచి తొలగించాయని, దీనివల్ల తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు, పథకాలు, రిజర్వేషన్లు పొందలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి కోటేశ్వరరావు, గుత్తుల వెంకటరావు, కే. వెంకట్రావ్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీలో చేరికలు

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:



ట్రాన్స్‌కో డిపార్ట్మెంట్ కార్పోరేట్‌లో 10 మంది డ్రైవర్స్ విల్సన్, ఆల్బర్ట్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ నుంచి ఐఎన్‌టీయూసీలో చేరారు. స్వామి, సలీమ్‌లు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. జీఎం ట్రాన్స్‌పోర్ట్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాయమల్లు, ఖుర్షీద్ ఆలీ, వినయ్ తుళ్ల, యాదగిరి, పాక ప్రసాద్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:



సుజాతనగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, డీసీవో వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ జగన్, ఎంఆర్‌వో శిరీష, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఏవో నర్మద, సీపీఐ నుంచి సాబీర్‌పాషా, టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, ఎంపీటీసీ బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌లో ఆటల పోటీలు

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: సింగరేణి కార్పోరేట్ ఏరియాలో సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 2023 సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఈ ఆటల పోటీలను ముఖ్య అతిథిగా ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. పాసింగ్ ద బాల్, మ్యూజికల్ చైర్, బాంబ్ ఇన్ సిటీ తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావుతో పాటు సీనియర్ పీవో టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, స్పోర్ట్స్ కో ఆరినడనేటర్ పాస్‌నెట్, సేవా కో ఆర్డినేటర్ ఎంఏ షరీఫ్, సేవా సెక్రటరీ మునీల, సేవా కో ఆర్డినేటర్లు సుజాత, పుష్పలత, మీనా కుమారి, రమాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, దీప, వహీద, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.



## హైస్కూల్ పీడీని సస్పెండ్ చేయాలి

జూలూరుపాడు, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:



జూలూరుపాడు హైస్కూల్ పనిచేస్తున్న పీడీని సస్పెండ్ చేయాలని వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాలు మంగళవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్, గుగులోత్ వంశీలు మాట్లాడుతూ... స్థానిక హైస్కూల్‌లో పీడీగా విధులు నిర్వహిస్తున్న అరుణ కుమారి శుక్రవారం మధ్యాహ్ననం పూట తన కారును నలుగురు విద్యార్థులతో కడిగించుకోవడం జరిగిందని, విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయించుకోవడం సరైందికాదని అన్నారు. గతంలోనూ విద్యార్థులతో అనేక వ్యక్తిగత పనులు చేయించుకోవడం జరిగిందని అన్నారు. వెంటనే పీడీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడా అభిమిత్ర, చాంద్‌పాషా, ఆనగంటి లక్ష్మీ, లక్కినేని అపర్ణ, జ్యోతిలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

పాల్వంచ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:



కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లోని క్రిస్టియన్ ఎంప్లాయిస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. బ్రదర్ అభిషేక్ ముఖ్య వక్తగా పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. సీఈతో పాటు ఎస్ఈలు సత్యనారాయణ, కృష్ణ, రామారావు, వరప్రసాద్‌లు పాల్గొన్నారు. సీఈ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ... క్రిస్మస్ పర్వదినం, దాని ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏవో జార్జి, సీఈ గీతా విజయలక్ష్మీ, ఏడీఈలు సర్వశ్రీ నాగయ్య, అనీల్‌కుమార్, సుధారాణి, యశోద, శిరీష, ఏఈలు స్రైమన్, రమాప్రసన్య, శ్రీవాణి, ప్రసన్న, ప్రజ్ఞ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగమయ్యాయి : సర్పంచ్

ములకలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాజాపురంలో 45 ఇంకుడు గుంతలు తీసుకున్న గుత్తేదారుడు వాటిని పూర్తిచేయకుండా రూ.90వేలు దుర్వినియోగం చేసినట్లు సర్పంచ్ గడ్డం భవానీ ఆరోపించారు. మంగళవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆ గుత్తేదారునికి మొదటి నుంచి పనులు అప్పగించవద్దని సర్పంచ్‌గా చెబుతున్నా రాజకీయ అండదండలతో పనులు చేస్తానని తీసుకుని ప్రజల నుంచి కూడా కొంత డబ్బు వసూలు చేసి వాటిని పూర్తిచేయలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎంపీడీవోకు ఫిర్యాదు చేయగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని సర్పంచ్ తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీటీసీలు

ములకలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఎంపీటీసీల బృందం మంగళవారం ఘనంగా సత్కరించింది. ఎంపీపీ మట్ల నాగమణి, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, ఎంపీటీసీలు మడకం విజయ, సున్నం సునీత, కొర్రి భద్రం, తాటి తులసి, శెనగపాటి మెహరామణిలు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాకప్పి ఘనంగా జారెను సత్కరించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా అధికారులు ప్రజాప్రతినిధులతో పనులు చేయించాలని, ఉద్యోగులకు విధుల్లో ఇబ్బందులుంటే తనకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్సైలతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కొత్త బొగ్గుగనులను సాధిస్తాం: బీఎంఎస్

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త: సింగరేణిలో కొత్త బొగ్గుగనులను సాదిస్తామని, సింగరేణి ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా ఆధునీకరిస్తామని, సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామని బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. కాగడ గురునతపై ఓటు వేసి బీఎంఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీకేఓసీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, పవన్‌కుమార్, కిషన్, మల్లికార్జున్, రంజిత్, నరేష్, యోగి రవీందర్, రాంబాబు, నర్సింగరావు, మూర్తి పాల్గొన్నారు.

# నిబద్ధతతో పరిపాలన సాగిద్దాం

**- ప్రభుత్వ పాలనలో అధికారులది గొప్ప పాత్ర**

**- నియోజకవర్గ పాలనలో పెద్దన్నపాత్ర పోషిస్తా**

**- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా**



కొత్తగూడెం, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): నిబద్ధతతో పరిపాలన సాగిద్దామని, ప్రభుత్వ పాలనలో అధికారులది గొప్ప పాత్ర అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా శాఖల అధికారులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కొత్తగూడెం నియోజకవర్గం రెండు పట్టణాలు, ఐదు మండలాలుగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులుగా తమ కార్యకలాపాలను నిర్వహించాలని కోరారు. నియోజకవర్గం రానున్న కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా విరాజిల్లాలని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుటకు అనువైన ప్రాంతాలను గుర్తించి పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నానన్నారు. పాల్వంచ పట్టణం మున్సిపల్ ఎన్నికలు జరగక నేటికీ 21 సంవత్సరాల కాలం పూర్తైందని, పాల్వంచ మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరిపేందుకు అధికారులు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇసూనత ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన బైపాస్‌రోడ్డు నిర్మాణ పనులను అతి త్వరలో పున ప్రారంభించి ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, సాబీర్‌పాషా, నాగా సీతారాములు, ఎంపీపీ సోనా, చుంచుపల్లి ఎంపీపీ శాంతి, సీపీఐ కౌన్సిలర్లు, మండల కార్యదర్శులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పాల్వంచ కేటీపీఎస్‌కు బదిలీ చేయించాలని ఎమ్మెల్యేలకు వినతి



పాల్వంచ, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): టీఎస్ జెన్కో వైటీపీఎస్ దామరచర్ల నరుంచి టీఎస్ ట్రాన్స్‌కోలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఫోర్మెన్లను కేటీపీఎస్5,6 దశలు, కేటీపీఎస్ 7వ దశ, కేటీపీఎస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ పాల్వంచకు బదిలీ చేయించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఫోర్మెన్లు ఎరుకల వెంకటేశ్వర్లు, ఖాజామోహినుద్దీన్, తుంపురు విజయ్‌కుమార్, ఉబ్బన కృష్ణమూర్తి, బండా యాదగిరి, కొండేటి జయరాజు, కొండేటి శ్రీను, చావా విజయ్, సతీస్, వీవీ రవి, సాధిక్‌ఖాన్, సునీల్, కే.వీ. రమణ, నాగేశ్వరరావు, కాంతారాజు, అంజం రాజు, కత్తి రాందాస్‌లు పాల్గొన్నారు.

## తెలుగు మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కొత్తగూడెం, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): వచ్చేఏడాది జనవరి 5,6,7 తేదీల్లో ఏపీలోని రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. తెలుగు మహాసభల నిర్వాహకులకు కవులకు, కళాకారులకు ఎమ్మెల్యే కూనంనేని అభినందనలు తెలిపారు. ఆ తర్వాత అంతర్జాతీయ తెలుగు మహాసభల సంచాలకులు, గజల్ కవి రాజేష్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు జరిగే మహాసభల్లో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనం, కథా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తూముల శ్రీనివాస్, కొత్తపల్లి శేషు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో సెమీక్రిస్మస్ వేడుకలు

పాల్వంచ, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వదనద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమదాస్, మహేష్, భూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దీవెనలు అందజేశారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న గౌడ్, భట్టు మురళీ నాయక్, కొర్రాజుల విజయ్, కోటి, కట్టా సోమయ్య, రాము నాయక్, అరిగే గోపీ, వానపాకుల రాంబాబు, భుక్యా గిరిప్రసాద్, మధు, ప్రవీణ్, రాంబాబు, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఎన్నికైనా గెలిపించే సత్తా ఉన్న నాయకుడు పొంగులేటి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన గెలిపించే సత్తా ఉన్న నాయకుడు పొంగులేటి అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులను నియమించిందన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అధిష్ఠానం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిందన్నారు. ఈ విషయాన్ని హర్షిస్తూ మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, భట్టు మురళి, పులి సత్యనారాయణ, రవూఫ్, డిష్ నాగేశ్వరరావు, ఉండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్, వజ్జల రాము, బట్టల రాంబాబు, చారీ, వన్నాపురం శ్రీను పాల్గొన్నారు.

## అమృత ఆస్పత్రి ఆపన్న హస్తం




పాల్వంచ, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): మండలంలోని యానంబైలు గ్రామ పంచాయతీ పరిధిలోని సారెకల్లు అనే గిరిజన గ్రామం లో నివసిస్తున్న కుటుంబ బాలకు దుప్పట్లు, పిల్లలకు స్నాక్స్ అందించడం జరిగింది. కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో అడవిలో నివసిస్తున్న కొన్ని గిరిజన కుటుంబాలు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు, కొత్తగూడెం అమృత ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ సహాయ సహకారాలు అందించారు. ఫౌండేషన్ సభ్యులు లేంటిల్, గంగా, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## మంత్రులకు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్యలపై వినతి



కొత్తగూడెం, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర మంత్రులకు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ బృందం నూతనంగా ఎన్నికైన మంత్రులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి దయానందరావు, ఎనగంటి అర్జున్‌రావు, ఇనుముల వెంకటేశ్వర్లు, కండె రాములు, బోడ ముత్తయ్య, నీలం పార్వతి, కుమ్మరి సమ్మయ్యలు పాల్గొన్నారు.

## శ్రీరాముని శోభాయాత్రలో ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త): అక్షింతల కలశ శోభాయాత్ర సందర్భంగా అయోధ్య రామమందిరం నుంచి శ్రీరాముని తలంబ్రాలు ములకలపల్లికి చేరుకున్న సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. శ్రీరాముని తలంబ్రాలు ప్రతి ఇంటికి చేరవేసే కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అవినీతి ప్రభుత్వం కూలింది

**ప్రజాప్రభుత్వం వచ్చింది**

**అర్హులకు ఆరు గ్యారంటీలు అమలు**

**ప్రతి కుటుంబంలో సభ్యుడిగా ఉంటా**



**పినపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 సంవత్సరాల కాలంలో ప్రజలను పట్టి పీడిస్తున్న అవినీతి ప్రభుత్వం కూలిందని, భారీ మెజార్టీతో ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో మంగళవారం కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం హాజరయ్యారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మొదటిసారిగా ప్రభుత్వం పర్యటనలో భాగంగా తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ కార్యాల సిబ్బంది, ఉద్యోగులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండల వ్యాప్తంగా 38 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రజల దోపిడీ ముఠా అరాచకాలతో అవస్థలు పడ్డారని, నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును సెటిల్‌మెంట్ అడ్డాగా మార్చారని అన్నారు. ఇప్పటి నుంచి నూతన ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రజా భవన్‌గా మారి సామాన్యుల సమస్యలు చెప్పుకునే వేదికగా ఉంటుందని ఆయన అన్నారు. దొంగల ముఠాను దోపిడీ దారులను పార్టీ గేటు కూడా తాకనివ్వని హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలను, పార్టీ కార్యకర్తలను, నాయకులను గుండెల్లో పెట్టుకుంటామన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత జవాబుదారీతనం ఉంటుందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్లు, చేయూత పథకం, ఉచిత కరెంట్ మహిళలకు 2500 రూపాయలు నగదు అందజేయడం లాంటి సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. 100 రోజుల్లో రూ. 500కి గ్యాస్ సిలిండర్, రూ.5లక్షలు పెట్టి ఇందిరమ్మ ఇల్లు, చేయూత కింద 4000 పెన్షన్, చదువుకునే విద్యార్థులకు విద్య భరోసా కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామం పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హాయంలో ఇసుక దందాల అక్రమ దందాలు భూకబ్జాలు చేసిన ఎవరిని వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, సర్పంచులు తోలెం కళ్యాణి, కొరసా కృష్ణంరాజు ఈసంబవతి వర్స స్వాతి, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం, ఈదురూగా పార్టీ యువజన సంఘం నాయకులు కొర్సా ఆనంద్, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, సురసాని తిరుపతిరెడ్డి, గుట్టయ్య, కొమరం రాములు, కొమరం వెంకటేశ్వర్లు, మల్లయ్య, సాంబ మహిళా నాయకులు, కార్యకర్తలు, మండల తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేకర్, ఆర్ఐలు వీరభద్రం, బాలకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

**కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 19 – ప్రభాతవార్త:**

క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూనంనేని సాంబశివరావును ఆయన నివాసంలో జిల్లా క్రీడా సంఘాల ప్రతినిదులు కాశీహుస్సేన్, ఇనిగాల మొగిలి, కూచన కృష్ణారావుల ఆధ్వర్యంలో పలువురు క్రీడా సంఘాల కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాకేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో 25 క్రీడాంశాల్లో వేలాది మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, ఇందులోజాతీయ, అంతర్జాతీయ, ఆసియా క్రీడల్లో సైతం పాల్గొని పతకాలు గెలుపొందిన క్రీడాకారులు ఉన్నారని, క్రీడా మైదానాలు, శిక్షణ కేంద్రాలు, శిక్షణ సామాగ్రి పలు రకాల అవసరాలు క్రీడాకారులకు కావాలని అన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే క్రీడాకారులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఆదినారాయణ, బరిగెల భూపేష్ కుమార్, కే.సదానందం, నిహారిక, సీనియర్ కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేని కలిసిన ఏరియా జీఎం

**కొత్తగూడెం, డిసెంబర్ 19 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు అధికారులతో కలిసి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించారు. శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ఏమేమీ చర్యలు తీసు కున్నారు, మున్ముందు ఏమేమి చర్యలు తీసుకోవాలనే విషయాలపై జీఎం తో కూనంనేని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తొరియా నాయక్, ఎస్టేట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సత్తుపల్లి ఎమ్మెల్యేను కలిసిన సింగరేణి జీఎం

**కొత్తగూడెం, డిసెంబర్ 19 – ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు అధికారులతో కలిసి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాలు అందించారు. శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. సత్తుపల్లిలోని చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ఏమేమీ చర్యలు తీసుకున్నారు, మున్ముందు ఏమేమి చర్యలు తీసుకోవాలనే విషయాలపై జీఎంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్‌వోసీ పీవో వెంకటేశ్వరచారి, ఎస్వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్‌ఆఫీసర్ తొరియా నాయక్, ఎస్టేట్స్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**పంచాయతీ అధికారులు సహకరించాలి : ఎంపిఓ వెంకటేశ్వర్లు**





**పినపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందని, ప్రజలందరూ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు కోరారు. కొన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు ఎంతో కాలం నుంచి పేరుకు పోయాయని, పారిశుధ్య పనుల్లో భాగంగా అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు స్థానిక ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపిఓ వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోగల ఏడూళ్లబయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎక్స్ రోడ్ బయ్యారం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు రహదారికి ఇరువైపులా ఉన్న చెత్త, మట్టి, చెట్లను తొలగించే పనిలో భాగంగా మండల పరిధిలోని 23 పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల సహకారంతో మంగళవారం పారిశుధ్య పనులను చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. మరో రెండు రోజులు ఇదే పంచాయతీలో పనులు చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలో పారిశుధ్యం, శానిటేషన్, విధిలైట్లు, డంపింగ్ యార్డు, పొడిచెత్త సేకరణ నిరంతరం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత పంచాయతీ ప్రభుత్వ అధికారులైన తాము కార్యాలయానికి పరిమితం కాకుండా మండల వ్యాప్తంగా గల పంచాయతీలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా పంచాయతీలో గుర్తించిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుం దన్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులకు సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు విధిగా పంచాయతీలో ప్రజలు అందుబాటులో ఉంటూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఎవరైనా బాధ్యతా రహితంగా ప్రవర్తించినట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, 23 పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## హక్కులను తాకట్టుపెట్టడమే జాతీయ సంఘాల పని

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :**



సింగరేణి కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడం, అనేక హక్కులను పోగొట్టడమే జాతీయ సంఘాల పని అని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా ఓసీ స్టోర్స్, ఏరియా వర్క్ షాపు, జీఎం ఆఫీసులో జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్మికుడికి అన్ని పనుల్లో తోడుగా నిలిచి అందరి కష్టసుఖాల్లో అండగా నిలబడే టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు. ప్రతి కార్మికుడు అప్రమత్తంగా ఉండాలని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకునే సంఘాలను నమ్మవద్దన్నారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు కష్టకాలంలో తోడుగా ఉండే టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, మునిగెల రమేష్‌బాబు, మైబూబ్ పాషా, గంగాధర్, మనోహర్, శ్రీనివాసరెడ్డి, అమీనుద్దీన్, రాందాస్, శ్రీను, సీత పాల్గొన్నారు.

# రబీ పంట సాగు మెలకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి





### మెరుగైన ఫలితాలు సాధించేలా అదికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

ఖమ్మం,డిసెంబర్ 19, ప్రభాతవార్త ః

రబీ పంట సాగు మెళకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన ఫలితాలు సాధించేలా వ్యవసాయ శాఖాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, వ్యవసాయ శాఖాధికారులతో రబీ 2023-24పంట పెట్టుబడి ఆర్థిక సహాయం, రైతుభీమా, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ఫలితాల కార్డుల అందజేత, పంటల నమోదు తదితర అంశాలపైన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా స్థాయి మొదలు, డివిజన్, మండల, క్లస్టర్ స్థాయిలో అధికారులు పూర్తి సమన్వయంతో రైతులకు పంట సాగు విధానంపై ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల కనుగుణంగా విధి విధానాలు తెలియజేయాలన్నారు. పామాయిల్ సాగు లాభసాటిదని, పామాయిల్ సాగు విస్తరణ లక్ష్యాల కనుగుణంగా రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలన్నారు. రైతు వేదికల్లో నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ పంట సాగు మెళకువులు, క్రమపద్ధతిలో క్రిమిసంహారక ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్ పరిధిలోని విస్తరణాధికారులు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించి తమ క్లస్టర్ పరిధిలో రైతులకు చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సాంకేతిక విభాగం సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యానవన శాఖ ఏడి అనిత, ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వాసికి ఐసీఎస్ఎస్ఆర్ ఫోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్

ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 19, ప్రభాతవార్త ః



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హుస్నాబాద్ గ్రామానికి చెందిన, డా॥ మాగీ వెంకన్న ఇండియన్ కౌన్సిల్ ఆప్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్) ఫోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌కు ఎంపికైయ్యారు. దీనికి గాను ఆయనకు భారీగా పారితోషికం లభించనుంది. ఈ స్టడీ ద్వారా ఎంతో మంది ఆర్టిజంతోబాధపడే పిల్లలు మాట్లాడటానికి దోహదపడుతుందని, తద్వారా పిల్లలు వారి తల్లిదండ్రుల బాధల విముక్తికి ఎంతగానో ఉపయోగపడుతుందని డా॥ వెంకన్న పేర్కొంటున్నారు. ఈ పరిశోధన ప్రొసెసర్ కె మాధవి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్టడీస్ నుండి దేశవ్యాప్తంగా వెంకన్న ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం. గతంలో వెంకన్న 2సార్లు హార్వర్డ్ యూనివర్సిటీ అమెరికాకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.



## అమ్మవారిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు

పాల్వంచ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ ఈవో, ధర్మకర్తలు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించారు.

## బాలికల సాధికారతపై అవగాహన సదస్సు



### - పాల్గొన్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

అదపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో బాలికల సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలోని ఏజెన్సీ ఏరియా కనుక గిరిజనులు, వెనుకబడిన కుటుంబాల బాలికలకు తమ హక్కులు, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత, మానసిక వికాసం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఏజెన్సీలలో ప్రజలు బాలికలకు చిన్న వయస్సులోనే వివాహాలు జరిపించడం తమ ఆచారంగా భావిసానతరని, ఆ వివాహాల వల్ల జరిగే నష్టాన్ని వారికి వివరించాలని, ఆడపిల్లల మానసిక, శారీరక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని, వారికి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక అధికారి సర్ఫుదీనదన్, కేజీవీబీ జీసీడీవో అన్నామణి, షీటీం ఎస్సై రమాదేవి, సఖి అడ్మిన్ శుభశ్రీ, మెంబర్ సీ డబ్ల్యూసీఎస్ సుమిత్రా దేవి, డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు గనులు సాధిస్తాం

### -సింగరేణి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా ఆధునీకరిస్తాం

### -మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌లో బీఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 ః



సింగరేణి సంస్థలో గత ప్రభుత్వాలు రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం కొత్త గనుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గు గనుల్లో నిల్వలు అంతరించిపోతున్నాయని, సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌ను గెలిపిస్తే కొత్త బొగ్గు బావులు సాధిస్తామని బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించి పీకే ఓసీ-2, మణుగూరు ఓసీ, ఏరియా వర్క్‌షాపుల్లో నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొని కొత్త గనులు ఏర్పాటు చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి ఉద్యోగుల భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. సింగరేణి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఆధునీకరిస్తామని, నాణ్యమైన విద్యను అందజేసేందుకు కేంద్రియ విద్యాలయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాగడ గుర్తుకు ఓటు వేసి బీఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పి.మాధవనాయక్, టిఎస్ పవన్‌కుమార్, ఏరియా ఉపాధ్యక్షులు కిషన్, మల్లిఖార్జున్, రంజిత్, నరేష్, యోగి, రవీందర్, రాంబాబు, నర్సింగరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగారశిక్ష

కొత్తగూడెం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

పోక్సో కేసులో వ్యక్తికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2021 జనవరి 30న మైనర్లు అమ్మాయిని కిడ్నాప్ చేశారని, తన తండ్రి పీఎస్ భద్రాచలం టౌన్‌లో ఫజర్యాదు చేఉయగా అప్పటి ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసుకోగా ఎస్పీ వినీత్, అప్పటి ఏఎస్పీ రోహిత్‌రాజ్‌లు దర్యాప్తు చేసి పి.రాజేష్‌పై కోర్టులో ఛార్జిసీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాల ఏడు నెలల ఇరవై రోజులు జైలు శిక్షతో పాటు రూ.3 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఏపీపీ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ చేశారు.




# 6 గ్యారంటీల హామీలు నెరవేర్చుతాం

-ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వ పాలన

-పథకాల పేరుతో డబ్బులు వసూళ్లు చేస్తే ప్రజా భవన్ గుమ్మ తాకనివ్వను

-ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు కట్టిస్తాం

-మణుగూరు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :

ప్రజలు మెచ్చేలా, నచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటుందని, ఆరు నూరైన 6 గ్యారంటీల హామీని అమలు చేస్తామని ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వ పాలన ఉంటుందని ప్రజా భవన్ నుండే సంక్షేమ పాలన అందజేస్తామని అన్నారు. మణుగూరులో త్వరలోనే ప్రజాభవన్ ప్రారంభిస్తామని అన్నారు. మీ కుటుంబంలో సభ్యుడిగా ఉంటూ ప్రజల్లో శభాష్ అనిపించుకునేలా పని చేస్తానని అన్నారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. పినపాక నియోజకవర్గంలో దొంగలకు, భూకబ్జాకోరులకు, భూ సెటిల్మెంట్ చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇంతకు ముందు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును సెటిల్మెంట్ అడ్డాగా మార్చారని ఇప్పుడు ప్రజా భవన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ నుండి ప్రజలకు సంక్షేమ పాలన ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ సారథ్యంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తానని అన్నారు. తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన వారిని, వేయని వాళ్లను గుర్తు పెట్టుకుంటాని అన్నారు. తన కోసం కష్టపడి పని చేసిన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా ధరఖాస్తు రూపంలో తనకు ఇవ్వాలన్నారు. పథకాల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని వారిని ప్రజా భవన్ గుమ్మం తాకనివ్వనని అన్నారు. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజలను, పార్టీ కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉంటుందని అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు అయ్యేలా ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ 6 గ్యారంటీల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో భూ సెటిల్మెంట్లు, కబ్జాలు, దోపిడిలు ఉండవని అలాంటి చర్యలు జరగనివ్వనని అన్నారు. ఇప్పటికే ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరు చిరునవ్వుతో ఉండాలనేదే లక్ష్యం అని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, సర్పంచులు బచ్చల భారతి, తాటి సావిత్రి, ఉప సర్పంచ తరుణ్‌రెడ్డి, బాజీ, కనకయ్య, వెంకట్రావ్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, కామిశెట్టి రామారావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :



పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మార్పు తీసుకువస్తాం

-సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :



ఈ నెల 27న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూని గెలిపిస్తే సింగరేణి సంస్థలో మార్పు తీసుకువస్తామని అన్ని కాలనీల్లో ప్రధాన సమస్యలు పరిష్కరిస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4, కొండాపురం భూగర్భగని, మణుగూరు ఓసీ గనుల్లో జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రానున్న కాలంలో కార్మికులకు పెద్ద ఎత్తున కలిగే నష్టాలు కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు బొగ్గు గనులను దారదత్తం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణను అడ్డుకోవాలంటే సీఐటీయూ యూనియన్‌కి మాత్రమే సాధ్యం అని అన్నారు. ఈ సమావేశంలో కె.బ్రహ్మచారి, టీవీఎంవీ ప్రసాద్, పీవీ, డీవీ, గద్దల శ్రీనివాస్, కొడిశాల రాములు, నర్సింహారావు, సత్రపల్లి సాంబశివరావు, లక్ష్మణ్‌రావు, విల్సన్, రాంమూర్తి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :

పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరులోని తన స్వగృహంలో మణుగూరు ఎంపీడీవో కె.చంద్రమౌళీ, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ రామారావులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్‌టీయూసీలో చేరిన టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :



మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి కార్యదర్శి బానోతు కృష్ణతోపాటు 50 మంది కార్యకర్తలు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరగా అందరికి యూనియన్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, సోమరాజు, ఏఎం చారి, జీవి, అజీజ్ అహ్మద్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :



మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన పాటి సిద్ది విఘ్నేశ్వర్ జూనియర్ నేషనల్ ఫుట్ బాల్ ఎస్‌జీఎఫ్ క్రీడలకు ఎంపికైన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎంహెచ్‌డి రాష్ట్ర యువసేన అధ్యక్షుడు

అశ్వాపురం,డిసెంబర్19,ప్రభాతవార్త.



రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఖమ్మం ఆయన క్యాంపు కార్యాలయంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌డి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కాకాని కొండలరావు ఉమ్మడిఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

కరకగూడెం,ప్రభాతవార్త:

గుండెపోటుతో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మృతి చెందిన ఘటన కరకగూడెం మండలంలో చోటు చేసుకుంది. అనంతారం గ్రామానికి చెందిన కొమ్ము కృష్ణకు సోమవారం అర్ధరాత్రి ఛాతీ భాగంలో విపరీతమైన నొప్పిరావడంతో ఇంట్లోనే కుప్పకూలాడు హుటాహుటీన కుటుంబసభ్యులు మణుగూరులోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు కృష్ణ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు చందా సంతోష్, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్, తుళ్లూరి బ్రహ్మయ్య కాంగ్రెస్ నాయకులుకృష్ణ భౌతికకాయానికి పార్టీ జెండాకప్పి నివాళ్లు అర్పించారు.

# మృతుడి కుటుంబాన్ని ఆర్ధికంగా ఆదుకోవాలి

### -బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



గార్ల, డిసెంబర్19 (ప్రభాతవార్త): ఉన్నత చదువు చదివి ఉద్యోగం రావడంలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న గిరిజన నిరుద్యోగి భూక్య వినయ్ కుటుంబానికి 50లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని బహుజన సమాజ్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగం రావడం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న మండల పరిధి ఎర్రమట్టి తండాలోని మృతుడి కుటుంబాన్ని మంగళవారం పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్నతో కలిసి పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాక కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలు తమపిల్లలు మంచి ఉద్యోగాలు పొందాలని భవిష్యత్తును ఆలోచించి కష్టపడి అప్పుసప్పో చేసి ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల కోసం కోచింగ్‌ల కోసం వేలరూపాయలు ఖర్చుపెడుతున్నారన్నారు. పరీక్షలు సరిగా నిర్వహించక, భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలంచెందడం వలన నిరుద్యోగులు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే ప్రకటించి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలే జీవితానికి పరిష్కారం కాదని యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాబోవు కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాన్ని బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్మించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుకున్న ప్రతిఒక్క నిరుద్యోగికి ఉద్యోగకల్పనకు ఎంతో కృషిచేస్తామని నిరాశచెందవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్, విజయకాంత్, శ్రీనివాసరావు, వినోద్, నరేష్, రమేష్, కాంతారావు, సత్యనారాయణ, తదితరులు ఆయన వెంటున్నారు.

## ఘనంగా గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి విష్ణుసహస్రనామార్చన



గార్ల, డిసెంబర్19 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో విష్ణుసహస్ర నామార్చన ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రతమహోత్సవంను పురస్కరించుకొని రెండవ రోజు సోమవారం ఆలయంలో అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామివారి, అమ్మవారలకువేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు సమర్పించి గంధం, పసుపు, కుంకుమ సమర్పించి వివిధ రకాల పూలతో ఘనంగా అలంకరించి పూజా మండపంలోకి వేంచేపు చేసినారు. భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవితదంపతులు స్వామివారికి పసుపు, కుంకుమలు, వివిధ రకాల పూలు, పూల మాలలు సమర్పించి పూజలు కూర్చోని కుం కుమార్చనాలను భక్తిగా చేశారు. అర్చకులు రామాయణం రామాచార్యులు మాట్లాడుతు మాసానాం మార్గశిరోహం మార్గశిర మాసం కన్నా గొప్పది మరేది లేదని సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అన్నారని తెలిపారు. సూర్యభగవానుడు ధనుస్సురాశిలో ప్రవేశించిన రోజును ధనస్సుం క్రాంతిగా పిలుస్తారని, నెలరోజులు చేసే దీక్షను శ్రీవ్రతం అంటారన్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీవ్రతంను ఆచరించి నెలరోజులు రోజుకు ఒకద్రావిడ పాశురంస్వామి వారికి విన్నవం చేసి మోక్షప్రాప్తి పొందిందని, అలానే వివాహం కాని ఆడపిల్లలు శ్రీవ్రతం చేసినా చక్కటి వరుడితో కళ్యాణం జరుగుతుందని, ఈమాసంలో అసత్యములు ఆడక, ధర్మమార్గంలోనే నడుస్తు స్వామివారి కృపకు ప్రాప్తు అవుతారని సూచించారు. ఈకార్యక్రమంలో భక్తులు సాయిశ్రావణి, సాయి మణికంఠ, ఉప్పల అనిప్రియా, హరీష్, తదితరులున్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ఇల్లెందు అగ్రభాగాన ఉంటుంది

### ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోరం



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు మంత్రుల సహాయ,సహకారాలతో ఇల్లెందును రాష్ట్రంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అగ్రభాగాన నిలుపుతానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని చెరువుకట్ట మామిడితోటల కాంగ్రెస్ పట్టణ ముఖ్యకార్యకర్తలు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే ఇల్లెందు ఎమ్మెల్యేగా గెలిపించిన అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఇప్పుడే కొత్తవారిని చేర్చుకోమని స్పష్టం చేశారు. డిశంబర్ 28వ తేదీ నుంచి కొత్తఫించన్లు, రేషన్ కార్డుల దరఖాస్తులు ప్రారంభమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పని సరిగా అమలు చేస్తామని ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు పరిచామని ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలకు తెలియర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు,పట్టణ మండల అధ్యక్షులు దిడ్డా డానియెల్, పులి సైదులు, ఐఎన్‌టియూసీ ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, కౌన్సిలర్లు అంకెపాక నవీన్, వార రవి, మొగిలి లక్ష్మి, పత్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## కోల్ ట్రాన్స్‌పోర్ట్ నూతన కమిటీ ఎన్నిక



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు కోల్ ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య నూతన కమిటీని ప్రకటించారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎ.లక్ష్మయ్య, అధ్యక్షుడిగా వరద రామచంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా జేపి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.మహేష్, ప్రచార కార్యదర్శిగా పి.మూర్తి, కోశాధికారిగా ముత్యాల వీరన్న, కమిటీ సభ్యులుగా మున్నా, వెంకన్న, శంకర్, మధు, విష్ణు, శేఖర్, రాజు ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులు కోల్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తిన సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఆళ్ల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చెరువు పరిరక్షణకై ఫెన్సింగ్ ఏర్పాటు: ఛైర్మెన్



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు పట్టణంలో ప్రధాన మంచినీటి వనరైన ఇల్లెందులపాడు మంచినీటి చెరువు కలుషితం కాకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం చెరువుకట్ట ఫెన్సింగ్ పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఫెన్సింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పనుల విషయంలో నాణ్యతా పాటించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉన్నా శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. మంచినీటి చెరువులో ఎటువంటి చెత్తాచెదారం వేయకుండా, చేపల వేటను అరికట్టేందుకే ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఏఈ శంకర్‌రావు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన మాలమహానాడు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్త సర్కారులో మాలలకు నామినేటెడ్ పదువుల్లో, మంత్రి పదవుల్లో ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేసారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా సక్రమంగా ఖర్చు చేయాలని కోరారు. మాలమహానాడు నాయకులు తప్పెట జయపాల్, చీదురు వెంకన్న, బెజ్జం రమేష్, చీదురు హరీష్, కనుకుల యాకాంతం, సదువాల కళ్యాణ్, సింగుదాల శర్వానంద్, దార సాత్విక్ పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**
కొత్తగూడ మండలకేంద్రంలోని గాంధీనగర్ ఆవాస ప్రాంతంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మెల్లెల రణధీర్, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్ కొబ్బరియాలు కొట్టి మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లు వేయడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లెల బాబు, సిద్దబోయిన లక్ష్మినారాయణ, మల్లెల సారయ్య, తాటి నవీన్, పాఖాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**
నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డిని కొత్తగూడ మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారంమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కొత్తగూడ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మ సురేందర్ మరియు యువ పాయకులు పాల్గొన్నారు.

## నేలవంచ ప్రత్యేక పంచాయతి ఏర్పాటు చేయాలి



***గూడూరు, డిసెంబర్ 19,***
మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ, దొరవారి తిమ్మాపురం గ్రామాలను కలిపి నేలవంచ కేంద్రంగా ప్రత్యేక గ్రామపంచాయతి ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూర్యసీతక్కను మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసి నేలవంచ గ్రామస్తులు వినతి పత్రం అందజేసారు. అదేవిధంగా నేలవంచ, దొరవారితిమ్మాపురం గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. సరైన రోడ్డు సౌకర్యం లేక తమ గ్రామాలు వర్షాకాలంలో బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోతా యని వివరించారు. ఈ రెండు గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మూతి పాపారావు, ఈసం శ్రీను, పూనెం నాగేశ్వర్‌రావు, ఈసం వీరభద్రం, చీమల నర్సయ్య, కల్లి భిక్షం, మద్దెల సురేష్, ఎలుగొండ ముత్తయ్య, కత్తుల నగేష్, ఈసం శ్రీనివాస్, మూతి భధ్రి తదితరులు ఉన్నారు.

## పొగాకు రైతులకు అదనంగా రుణాలు ఇవ్వండి



***దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త:***
మీచౌంగ్ తుఫాను కారణంగా తెలంగాణ ప్రాంతంలో వర్జీనియా పుగాకు రైతులు తీవ్రంఆ నష్ట పోయారని, వారికి అధనంగా రూ. 2 లక్షలు రుణ సౌకర్యం కల్పించాలని పుగాకు రైతు సంఘం యూనియన్ బ్యాంకు డిజిఎంను కోరింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో వర్జీనియా పుగాకు సుమారు 2 వేల ఎకరాలలో సాగు చేయగా, అందులో 1000 నుండి 1500 ఎకరాలు తుఫాను వల్ల నష్ట పోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు యూనియన్ బ్యాంక్ డిజిఎంను కలిసి వివరించినట్లు తెలిపారు. ఈ అ ధనపు రుణాల విధానం ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకులు అందజేస్తున్నాయని అదే విధంగా తెలంగాణ బ్యాంకర్స్ కూడా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పుగాకు బోర్డు కార్యదర్శి వివిఎస్ ప్రకాష్, డైరెక్టర్ కూకలకుంట కిషోర్, సీనియర్ రైతు నాయకులు సుంఖవల్లి వీరభద్రం, అల్లూరి రామారావు, మాధవరావు, సురేష్‌లు పాల్గొన్నారు.

## చిన్నారులకు దుస్తులు పంపిణీ



***దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త:***
సెమీ క్రిస్టమస్ వేడుకల సందర్భంగా దమ్మపేట చర్చిలో కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగేంధర్ తన సొంత ఖర్చులతో చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, ఫాస్టర్‌లు దేవయ్య,యేసుపాదం, కృష్ణ పాల్గొన్నారు.

## జంగాలపల్లికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలి



***గంగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త***
గంగారం మండలంలోని జంగాలపల్లి గ్రామానికి రాత్రి వేళలో గతం నడిపిన ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని గ్రామ సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం గ్రామస్తులతో కలిసి నర్సంపేటకు తరలివెల్లిన సర్పంచ్ అక్కడ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. నర్సంపేట నుండి జంగాలపల్లి గ్రామానికి గతం లో రాత్రివేళ కూడా బస్సు నడిపించారని, ఈ సౌకర్యాన్ని మధ్యలో తొలిగించారని డిఎంకు వివ రించారు. దీనివల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ధృష్టి సారించి వెంటనే జంగాలపల్లికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలని విజ్ఞప్తి చేసారు. డిఎంను కలిసిన వారిలో మాలోతు లాలు, శంకర్, కుషిందర్, జనార్థన్, గణేష్, రాజు తదితరులు ఉన్నారు.




## రామన్నగూడెంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో గల సియోను ప్రార్ధనామందిరంలో జరిగిన ఈ వేడుకల్లో రామన్నగూడెం, పండువారిగూడెం, నాగులగుంపు, దిబ్బగూడెం, అల్లిగూడెం గ్రామాలకు చెందిన విశ్వాసులు పాల్గొన్నారు. కాగా ప్రార్ధనా మందిరాన్ని క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని రంగులతో అలంకరించారు. కొవ్వొత్తుల వెలుగుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు సియోనుకుమార్, పీటర్ రాజు, ప్రకాషరావు, నడ్డి దేవదాస్, నెహ్రూ, కుమార్ రాజ, రాందాస్, రమేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సభలను జయప్రదం చేయాలి




***అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:***
ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో 2024 మార్చి 3న ఖమ్మంలో జరిగే జిల్లా సభలను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె కల్పన పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ పార్టీల ఐక్యతా సభల సందర్భంగా ఆ సభల విజయవంతానికి గాను చేయాల్సి న కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, కె భూలక్ష్మి, జి గంగ, రూపా, సరోజిని, లక్ష్మి, దుర్గమ్మ, ప్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలకు శిక్షణా తరగతులు



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:***
ఎన్నికల సంఘం మరో మారు ఓటరు నమోదుకు అవకాశం ఇవ్వడం మరియు రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బిఎల్‌ఓలకు మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణలో తమశీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటరు హక్కు కలిగే విధంగా ఓటరు నమోదు కార్యక్రమం జరపాలని, అదే విధంగా మార్పులు, చేర్పులు జరపాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బిఎల్‌ఓలకు సూచించారు.




## అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని

# బాధితులకు డబ్బులు చెల్లించాలి

### ప్రజావాణిలో 300 మంది బాధితులతో కలిసి వినతి





వైరా,డిసెంబర్19,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి వారిని ఆదుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వరనయంలో హైదరాబాద్ ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో సుమారు 300 మంది బాధితులను తీసుకొని అధికారులను కలిసి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని అర్జీని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ అగ్రిగోల్‌నడ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని, అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని నమ్మించి డిపాజిట్లు పేరుతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో దాదాపు రూ.5వేల కోట్లు వసూలు చేసి కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్‌దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజ్‌మెంట్‌ను అరెస్ట్ చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకుందని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంత డిపాజిట్‌దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని బాలమల్లేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు రూ.500కోట్ల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూలబడి 8 సవత్సరాలు గడిచిందని, తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అనేక మంది ఆత్మహత్యలకు గురయ్యారని అన్నారు. ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి మెమెరాండం ఇవ్వడంతో మా ప్రభుత్వం నెల రోజుల్లో వస్తుందని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని అన్నారని, అగ్రిగోల్డ్ యాజమాన్యం రియల్‌ఎస్టేట్ వేంచర్‌లలో ప్లాట్ కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసి ప్లాట్లు అందించాలని రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు. ఈ అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, కట్ల సతీష్, లక్ష్మీనారాయణ, శివకోటి విశ్వా, సుజాత, కుముద, సత్యనారాయణ, చారి, సంపత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు




కొణిజర్ల,డిసెంబర్19,ప్రభాతవార్త: పాఠశాల క్రీడలు అండర్ 14,17 విభాగంలో ఆదివారం జరిగిన చదరంగం పోటీల్లో పాల్గొని మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు షేక్ మొహమ్మద్(9వ తరగతి విద్యార్థి జి.నిషిరాజ్ ఫస్ట్ ఎంపిసి) ఎంపికకావడం జరిగిందని, అదేవిధంగా సోమవారం జరిగిన బాల్‌బ్యాడ్మింట్‌ను జిల్లాస్థాయిలో పోటీల్లో షేక్ అదిల్‌సోహెబ్(సెకండ్ ఎంపిసి), షేక్ ఆఫ్రోజ్(సెకండ్ ఎంపిసి) పాల్గొని ఈ నెల23,24 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం జరిగిందని, పాఠశాల కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఆర్.సైదులు, ఆర్ఎల్‌సి(ఖమ్మం) ఎంజె.అరుణకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం గర్వకారణమని విద్యార్థులను అభినందించి ముందు జరగబోయే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన వారిలో విజిలెన్స్ అధికారులు కె.సీతారాములు, జమీల్ పాషా, వ్యాయామ ఉపాధ్యాయుడు వి.హరీష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం తదితరులు ఉన్నారు.

## శ్రీకోదండ రామస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం





వైరా,డిసెంబర్19,ప్రభాతవార్త: వైరా శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల17వ తారీఖు ఆదివారం ధనుష్ సంక్రమణ నుండి జనవరి14 మరక సంక్రాంతి వరకు ధనుర్మాస మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుపబడునని దేవాలయ అర్చకులు శ్రీమాన్ ఆరుట్ల సతీష్‌కుమార్ ఆచార్యులు తెలిపారు. ప్రతినిత్యం ఉదయం 4గంటల నుండి ప్రతి నిత్యం ఉదయం 5గంటల 30 నిముషాలకు తిరుపల్లిచ్చి తిరుప్పావై సేవా కాలం నిత్యం ఆరుగంటలకు పాశుర విన్నపం ప్రవచనములు ప్రతిరోజు ఉదయం 9.30 గంటలకు ఆలయంలోని శ్రీగోదా రంగనాథమూర్తులకు విశేష ఆరాధన నిర్వహించబడునని తెలిపారు. స్థానిక వికాస్ తరంగణి వాసవి మహిళా మండలి భక్త బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం సేవా కాలం జరుపబడునని తెలిపారు. జనవరి1వ తారీఖు మంగళవారం 108 దివ్య మంగళ హారతులు స్వామి వారికి అందజేయబడునని తెలిపారు. 12 జనవరి శుక్రవారం ఉదయం 10గంటలకు కూడార్సై ఉత్సవాలు అష్టోత్తర శత 108 గంగాలములతో నివేదన బోగి పండుగ, ధనుర్మాస వ్రతసమాప్త పురస్కరించుకొని శ్రీగోదా రంగనాథ స్వామి వారి పాంచరత్త అగమోక్తంగా అత్యంత వైభవోపేతంగా ఉదయం 10.30గంటలకు గోదా రంగనాయకుల శాంతి కళ్యాణం జరుపబడునని తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 9గంటలకు శ్రీగోదాదేవికి కుంకుమార్చనలు జనవరి3వ తారీఖున బుధవారం రోజున మార్గశిర బహుళ దివ్య సప్తమి సందర్భంగా శ్రీకోదండ రామాలయంలో విశేష పుణ్యాదాయక లక్ష తులసి పూజ సాయంత్రం 7.30గంటలకు జరుపబడునని తెలిపారు. ఫలితంగా సర్వజన ఆయురారోగ్య అష్టైశ్వార్యాలు, సౌభాగ్యములు సిద్ధించునని తెలిపారు. ఈ నెల23వ తారీఖు వైకుంఠ ఏకాదశి తెల్లవారుజామున 3గంటలకు శ్రీస్వామి వారికి అభిషేక మహోత్సవం ఉదయం 5గంటలకు ఉత్తర ద్వార దర్శనములు ఉంటాయని అన్నారు. భక్తులు ముక్కోటి పర్వదినమున స్వామి వారికి నైవేద్యములు ప్రసాదములు, అభిషేకరుసుము వెయ్యి నూట పదహార్లు చెల్లించి పూజలు నిర్వహించవచ్చునని తెలిపారు. ధనుర్మాస నెల రోజులు రూ.316లు చెల్లించినచో నిత్య గోత్రనామార్చనలు జరిపి కూడార్సై ఉత్సవము నాడు స్వామి వారి సన్నిధిలో ప్రసాదములు అందజేయబడునని తెలిపారు. కావున భక్తులందూ ధనుర్మాస ఉత్సవములు సేవలను తిలకించి స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఎస్‌విడి.ప్రసాద్ సంప్రదించవచ్చునని తెలిపారు.

## కాంగ్రెస్ విధేయుడికి ఘన సన్మానం



కారేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలోని వర్గాలను సమైక్యపరుస్తూ పార్టీ విధానాలకు కట్టుబడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీ ఉన్నతే ఆశయంగా సంవత్సరాలు కష్టపడి చేసిన శ్రమకు గుర్తించిన వైనం. ఎక్కడ సమావేశాలు జరిగిన తనదైన శైలిలో పార్టీ వైఖరిని వివరిస్తూ అనర్గళంగా వివరించడమే తన ఎజెండా. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా పార్టీని వీడకుండా పార్టీ ఆదేశాలతో నిరంతరం పనిచేసిన కాంగ్రెస్ విధేయుడు తలారి. నడవడిని గుర్తించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగరేణి మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం డిసిసిబి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టౌన్ ప్రెసిడెంట్ జావిద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు లు జిల్లా మండల అధ్యక్షులు సమావేశంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ నమ్ముకుని నిరంతరం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. మూడు పీజీలు, 3 డిగ్రీలు చదివిన నిగర్వీగా నిరంతరం ప్రజలతోనే మమేకమైన వ్యక్తి అని అన్నారు. రాబోయే కాలంలో చంద్రప్రకాష్ సేవలను పార్టీ పొందుతుందన్నారు. పార్టీ బలోపేతం కోసం ఇలాగే నిరంతరం పనిచేయాలని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత గ్యాస్ పై వదంతులు నమ్మవద్దు :భూక్యా సోనీ



కారేపల్లి,డిసెంబర్ 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందివ్వనున్న ఉచిత గ్యాస్ పై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ వదంతులను నమ్మవద్దని గాదెపాడు ఎంపీటీసీ భూక్యా సోనీ జాంలా నాయక్ అన్నారు. మండల పరిధిలోని గాదెపాడు లో మంగళవారం ఆమె ఉచిత గ్యాస్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ కావాలంటే ఆ సర్టిఫికెట్లు, ఈ సర్టిఫికెట్లు కావాలని మధ్యవర్తులు డబ్బుల కోసం ఏదేదో చెబుతారని, అదంతా నిజం కాదని అన్నారు. ఉచిత గ్యాస్ పై విధివిధానాలను ప్రభుత్వం ఇంకా రూపొందించలేదని, త్వరలోనే రూపొందిస్తుందన్నారు. గ్యాస్ కనెక్షన్ డీలర్లు తమ మనుషులను ఇళ్ళకు పంపి, ఉచితంగానే కేవైసీ చేయిస్తారని, దీనికి ఎవరూ ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. గ్రామస్తులు కొందరు తనతో కేవైసీ కి ఆన్లైన్ చేయాలని, అందుకోసం డబ్బులు ఖర్చవుతాయని అంటున్నారని, అయితే అతంతా వట్టిదేనని, కేవైసీ ఆన్లైన్ కు ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లెదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా జాంలా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేని సన్మానించిన తెలుగు మహిళలు, సెక్యూరిటీ గార్డులు




సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): సత్తుపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. రాఘమయి దయానంద్‌ను ఆమె క్యాంపు కార్యాలయంలో తెలుగు మహిళా నేతలు, బొంతు విజయలక్ష్మీ, రమ్య, పద్మలు మంళవారం కలిసి ఆమెను శాలువాతో సత్కరించారు. తెలుగుదేశం, సిపిఐ, వైసిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి సమీప అధికార పార్టీ అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొందిన రాఘమయిని సత్తుపల్లిలోని ఆమె క్యాంపు కార్యాలయంలో తొలిసారిగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నియోజకవర్గంలోని మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మీరు పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసి మంచి పేరు విజయలక్ష్మీ, రమ్య, పద్మలు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరంతా నాపై నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించారని ధన్యవాదాలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు ఏఐటియుసీ సన్మానం :** సత్తుపల్లి నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. రాఘమయి దయానంద్‌ను ఏఐటియుసి సత్తుపల్లి పేయింటింగ్ కార్మిక సంఘం మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆమె క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా పేయింటింగ్ కార్మికులు మరియు సెక్యూరిటీ గార్డులు ఇళ్ళ స్థలాలు, ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని దండు ఆదినారాయణ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే రాఘమయి సిపిఐ సహాయ , సహకారాలతో నన్ను గెలిపించారని మీఅందరికీ భవిష్యత్‌లో మీ సూచనలు పరిగణలోకి తీసుకొని పేదలకు సహాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంగసాని వసంతరావు, కన్వీనర్ రమేష్, భాస్కర్, రావి నాగేశ్వరరావు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ డివిజన్ నాయకులు అశోక్, రామారావు, విస్తరయ్య, చారి, బసవయ్య, వెంకటేశ్వరరావు, స త్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయండి

## ఎమ్మెల్యేను సన్మానించిన సింగరేణి జిఎం,అధికారులు



సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): సత్తుపల్లి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన డా.రాఘమయి దయానంద్‌ను ఆమె క్యాంపు కార్యాలయంలో మంగళవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు మరియు అధికారులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న బొగ్గ ద్వారా కోట్లాది రూపాయలు సంస్థకు ఆదాయం వస్తున్న దృష్ట్యా అట్టి నిధులతో చుట్టు పక్కల గ్రామాలను అభివృద్ధి చేయాలని కావాల్సిన నిధులు సమకూర్చుకోవడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలలో జిఎం షాలెం రాజుతో ఎమ్మెల్యే రాఘమయి చర్చించారు. ఇక్కడనిధులన్నీ కూడా సంస్థకు మరియు సిఎస్ఆర్ నిధులు కలెక్టర్ పరిధిలో ఉంటాయని ఇట్టి నిధులు కావాల్సిన అభివృద్ధి పనుల కోసం సంస్థ సిఎండి మరియు కలెక్టర్ పరిధిలోని సిఎస్ఆర్ నిధులను మంజూరు చేయించుకోవాలని జిఎం ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, ఎస్ఓ -2 జిఎం జివి. కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డి. రమణారెడ్డి, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. థావుర్య నాయక్, ఎస్టేట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆటల పోటీలు



సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): కొత్తగూడెం ఏరియా సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా సత్తుపల్లిలోని లేడీస్ క్లబ్ మహిళలకు,మరియు ఉద్యోగస్థుల మహిళలకు స త్తుపల్లి గెస్ట్‌హౌస్ నందు మరియు , పీవి నర్సింహరావు కాలనీలో ఉద్యోగస్థుల గృహిణులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. సింగరేణి దినోత్సవ 2023 వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి ఆటల పోటీలను చీఫ్ గెస్ట్‌గా హాజరైన కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం. మధురవాణి షాలెం రాజు ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందినటువంటివారికి 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతులను ప్రధానం చేయనున్నామి తెలిపారు. ఈ క్రీడలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధురవాణి కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పద్మజ రాణి, కోటి రెడ్డి, కో ఆర్డినేటర్ సాగర్, సత్తుపల్లి లేడీస్ క్లబ్ మహిళలు, పీవి నర్సింహారావు కాలనీ ఉద్యోగస్థుల గృహిణులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడిగా 'పసుపులేటి'



సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): సత్తుపల్లి డివిజన్ ప్రైవేటు పాఠశాలల సమావేశం స్థానిక మదర్ థెరిస్సా పాఠశాలలో జరిగింది. అనంతరం ఈ దిగువ తెలిపిన వారిని డివిజన్ స్థాయి నూతన సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.డివిజన్ అధ్యక్షుడిగావిశ్వశాంతి విద్యాలయం కరస్పాం డెంట్ పసుపులేటి నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కార్యదర్శిగా వలసాల బాలాజీ (కల్లూరు), కోశాధికారిగా చీకటి శ్రీనివాస రావు (గీతాంజలి స్కూల్), ఉపాధ్యక్షులుగా పలగాని ఈశ్వర్ (పెనుబల్లి), సలహాదారుడిగా మంద పాటి ప్రభాకర్ రెడ్డి (సత్తుపల్లి), సహాయ కార్యద ర్శిగా చెన్నారావు (కందుకూరు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రైవే టు పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు కాంత్ రావు, నాయుడు వెంకటేశ్వర రావు, నాసరయ్య, ఆ సంఘ బాధ్యులు లక్కినేని ప్రసాద్, ఇస్మాయిల్, నాగేంధర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, పులి శ్రీనివాస రావు, డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు పాల్గొన్నారు.

# అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులకు దంత పరీక్షలు



పెనుబల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల అరుణోదయ మెరిట్ స్కూల్ నందు మంగళవారం సత్తుపల్లి పట్టణానికి చెందిన లక్ష్మీ మల్టిస్పెషాలిటి దంత వైద్యుల నూతకలంటి పెద్దిరాజు, ఖమ్మం పట్టణానికి చెందిన విజయలక్ష్మి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ ఏసిటిఓ ఫార్మా అండ్ ఈఎంఆర్ ఫార్మా స్యూటికల్ ఎస్. రామకృష్ణ, బి. శంకర్ తదితరులు మంగళవారం పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యుల సూచనల మేరకు దంతాలకు వచ్చే వ్యాధుల పట్ల పిల్లలకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వైద్యులకు, మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ వారికి పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ శంకర్, శ్రీను నాయక్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.




# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని అంగరంగ వైభవంగా రంగురంగుల విద్యుత్‌దీపాలంకరణతో అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి దయానంద్‌కు ఆలయ కమిటీ బాధ్యులు వనమా శ్రీనివాసరావు, వి. వెంకటేశ్వరరావు, అర్చకులు మరియు ప్రముఖులు ప్రత్యేక స్వాగతం పలకగా, ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకొని తీర్థప్రాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం, సీపీఐ నాయకులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు శిక్షణ



సత్తుపల్లి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త): కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మదర్‌థెరిస్సా కాలనీ కిష్టారం గ్రామ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను సింగరేణి సేవా సమితి అధ్యక్షులు ఎం. మధురవాణి షాలెం రాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్నటువంటి ఈ ఉచిత టైలరింగ్ శిక్షణను నిరుద్యోగ మహిళలు, గృహిణులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ శిక్షణా తరగతులకు క్రమం తప్పకుండా హాజరై శిక్షణను శ్రద్ధగా నేర్చుకొని ఆర్థికంగా ఉపాధి పొందుతూ ఇతరులకు కూడా నేర్పించే విధంగా ఉండాలని మధురవాణి మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవి. ఛాముండేశ్వరి నర్సింహరావు, ఎంవి. కిష్టారం గ్రామ సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, పద్మజ రాణి కోటిరెడ్డి, సీనియర్ పీవో వ ఇజయ్ సందీప్, సింగరేణి సేవా సంస్థ కో ఆర్డినేటర్ సీహెచ్. సాగర్, శిక్షణ నిర్వాహకులు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

కల్లూరు, డిసెంబర్ 19,(ప్రభాతవార్త) కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదు ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులు మంగళవారం శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ జనవరికి 18 సంవత్సరాలు నిండి పోతున్న యువతీ యువకులకు నమోదు కార్యక్రమం, నమోదులు, చేర్పులు, మార్పులు, తీసివేతలకు గ్రామాలలో బూత్ స్థాయి వద్ద నమోదుకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 63 మంది బూత్ స్థాయి అధికారులు శిక్షకులు బాబ్జి ప్రసాద్, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి



కామేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు, కురుమలు మేజర్ గా ఉన్న గ్రామాల్లో సర్పంచ్, ఎంపీపీ, జడ్ పి టి సి లు గా పోటీ చేయాలని, స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులతో సఖ్యతగా ఉండి, స్నేహపూర్వకంగా కొట్లాడి టికెట్లు తెచ్చుకుని గెలిచి రాజకీయ శక్తిగా ఎదగాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టరన మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కల్లూరు మండలం ముచ్చవరం గ్రామం నుండి దాదాపు 100 మంది యాదవులు కామేపల్లి మండలం పండితాపురం చేరుకుని మల్లా బాబు యాదవ్ ని వారి స్వగృహంలో మంగళవారం కలిసి గొర్రెల కోసం డీడీల తీసి రెండు సంవత్సరాల అయిందని, కురుమ యాదవులు పలు రకాల సమస్యల ను ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కోసం డీడీలు తీసిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని, ఎవరు ఆందోళన చెందనవసరం లేదని హామీ ఇచ్చారు. గతంలో మన యాదవ పెద్దలు గొర్రెలు కావాలి బర్రెలు కావాలని కాకుండా బాధ్యతగా మన పిల్లలకు మంచి ఉన్నత విద్య అందించాలని, అదేవిధంగా ఐక్యతతో వర్గాలకతీతంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో పోటీ చేయాలని సూచించారు. ఎందుకంటే గత 40 సంవత్సరాల నుండి కులాలే రాజకీయాలను శాసిస్తున్నాయని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ, రాంబాబు, తేలు నాగరాజు, శీలం జమలయ్య, వర్ధ పోయిన పుల్లారావు, ఎనుముల వెంకయ్య, శీలం తిరుపతరావు, గోసు నాగయ్య, తేలు రామకృష్ణ, దరగయ్య, గోసు కృష్ణ, రావ బంటి కృష్ణ తదితర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సుమన్ నాయక్

కామేపల్లి,డిసెంబర్ 19, ప్రభాతవార్త :



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఖమ్మం క్యాంప్ ఆఫీసులో కామేపల్లి మండల యువ నాయకుడు సుమన్ నాయక్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించి మంత్రి పదవిని పొందటం, రెండు పార్లమెంటు స్థానాలకు ఇన్చార్జిగా నియమి తులు కావడం పట్ల పొంగులేటి కి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అనంతరం కామేపల్లి మండలంలో అర్హులైనా వారందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అంజేయాలని కోరారు. దీంతో మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించినట్లు సుమన్ నాయక్ మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

చండ్రుగొండ, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

ఎన్నికల విధులను సమర్థవంతంగా బీఎల్వోలు నిర్వర్తించాలని మాస్టర్ ట్రైనీ వినయ్ అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ మండలాలకు చెందిన బీఎల్వోలకు శిక్షణ తరగతుల్లో అవగాహన కల్పించారు. రాబోయే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని కొత్తగా ఓటర్ల నమోదును సైతం పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేయడంలో సైతం తగిన జాగ్రత్తలు నిమమ నిబంధనలు పాటించాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారందరికీ ఓటుహక్కు వచ్చేలా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాజియా సుల్తానా, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, బీఎల్వోలు పాల్గొన్నారు.

## ర్యాలీలకు ఎలాంటి అనుమతులు లేవు

కొత్తగూడెంక్రైం, డిసెంబర్ 19 - ప్రభాతవార్త:

పుట్టినరోజులు, మరే ఇతర వేడుకలకు బైక్ ర్యాలీలు నిర్వహిం చేందుకు ఎలాంటి అనుమతులు లేవని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ఎలాంటి చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి అనుమతులు లేకుండా బైక్ ర్యాలీలు నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## రోగులకు తగిన వైద్య సేవలు అందించండి



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

హస్పిటల్‌కు వచ్చే రోగులకు తగిన వైద్య సేవలు అందించాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వెంకటేశ్వరరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను ఆయన తనిఖీ చేసారు. పోస్టుమార్టం గదిని ఆయన పరిశీలించారు. హస్పిటల్ ఆవరణలోని పరిసరాలను ఆయన తిరిగి చూసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలైకి వెళ్లిన అయ్యప్ప భక్తులు



కామేపల్లి,డిసెంబర్ 19 , ప్రభాతవార్త :

40 రోజులపాటు కఠోర దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడులతో శబరి క్షేత్రానికి మంగళవారం తరలి వెళ్లారు. కామేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద లచ్చ తండా, కొత్త తండా, గోపాలపురం, కామేపల్లి తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప దీక్ష స్వాములు స్థానిక సాయిబాబు మందిరం, హనుమంతుడు దేవాలయాల్లో గురు స్వాములచే ఇరుముడులు కట్టించుకుని శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయాలు అయ్యప్ప స్వాములు, బంధువులు, మిత్రులతో కిటకిటలాడాయి. అయ్యప్ప నామస్మరణతో మారుమోగాయి. గిరిజన తండాలలో సాంప్రదాయ పాటలతో సందడి చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఈ హీరాల లాల్, బాలు నాయక్, సర్పంచ్ అర్జున్, పాప్యా నాయక్, రాజు నాయక్, బద్రు నాయక్, అజ్మీర మహేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డిప్యూటీ డిఎంహెచ్వో



కామేపల్లి,డిసెంబర్ 19 , ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బెజవాడ సైదలు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు తీరు తెన్నులను పర్యవేక్షించారు. గర్భిణీ మహిళల నమోదు, సాధారణ ప్రసవాలు, ప్రభుత్వ ప్రోత్సాహకము



పై వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలకు పలు సలహాలు, సూచనలు చేశారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యం దేశాభివృద్ధికి సోపానం అన్నారు. ప్రతి గర్భిణీ మహిళ కచ్చితంగా తమ పేరును నమోదు చేయించుకోవాని, సర్కారు వైద్యశాలలోనే సుఖ ప్రసవం చేయించుకోరి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకమును పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, పల్లె దవాఖానా వైద్యులు, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెచ్ ఇ ఓ బి. దూప్ సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.




## పైనంపల్లిలో ఆటో డ్రైవర్ల రాస్తారోకో, ధర్నా



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకం వలన తమ ఉపాధిని కోల్పోయామని ఆరోపిస్తూ నేలకొండపల్లి లోని కోదాడ అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్లు మంగళవారం జిల్లా సరిహద్దులోని పైనంపల్లి బ్రిడ్జి వద్ద ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై బైఠాయించి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రహదారి పైన ఆటోలను నిలిపి వారు ఆందోళన చేసారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఆటోలు ఎక్కేవారే కరువైనారని వారు ఆరోపించారు. ఆటో కిరాయిలు రావడం లేదని, ఆటో ఫైనాన్స్ కట్టలేక, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడేపరిస్థితి నెలకొన్నదని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఆటో డ్రైవర్ల ఉపాధికి ప్రతిబంధకంగా మారిన మహిళల ఉచిత బస్సు పథకాను వెంటనే నిలిపి వేయాలని వారు డిమాండ్ చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లకు సరైన ఉపాధి కల్పించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో నేలకొండపల్లి టూ కోదాడ ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షుడు చాట్ల వాసు, ఉపాధ్యక్షుడు డి.రాంబాబు, ఆటోడ్రైవర్లు టి.వెంకటరత్నం, ఎ.నర్సింహరావు, పి.ఉపేందర్, పి.తిరపయ్య, ఎస్‌కే.నాగులు, ఎం.వెంకటేష్, పి.కృష్ణ, ఎస్‌కే.ఇస్మాయిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు సాగునీరు అందించి ఆదుకోండి



నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

ప్రస్తుతం రైతులు సాగుచేస్తున్న పంటలకు ఆరుతడులగా సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ గత వానాకాలం సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వలన ప్రాజెక్టులలోకి సరిపడా నీరు లేక రైతులు బోరు బావుల క్రింద సాగరు ఆయకట్టు క్రింద కొంతభాగం అరకొరగా రైతులు పంటలు సాగు చేసారని ఆయన చెప్పారు. పంటలు చేతికందే సమయంలో కనీసం ఆరుతడులుగానైనా సాగునీరు అందించి పంటలను కాపాడాలని, తగిన గిట్టుబాటు ధరను అందించి రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. సాగునీరు సరఫరా చేయకపోతే రైతులు సాగు చేసిన పంటలు పండక తీవ్ర ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, దీని వలన నిత్యావసర ధరలు పెరిగే పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. కమ్యునిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజండాగా రానున్న కాలంలో ప్రజలను సమీకరించి ఉద్యమించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రగిరీషుడికి భక్తుల నీరాజనం



-నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య
-తన్మయత్వంతో మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు
-నేడు బలరామవతారంలో దర్శనమివ్వనున్న రాముడు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి మంగళవారం దశవతారాలలోని ఏడవ అవతారమైన నిజరూపవతారం (శ్రీరామ వతారం)లో భక్తులకు దర్శనమిచ్చి పరవశింపజేశారు. మొదటగా అర్చక స్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగు రంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు, మదన్‌మోహన్‌చార్యులు శ్రీస్వామి వారి శ్రీరామవతారం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ .. లోక కంఠకులైన రావణ, కుంభ కర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాల కన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామ చంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని భక్తులకు వివరించారు. నిజరూపవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, సాయి బాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు బుధవారం బలరామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

### -తనయత్వంతో పారవశ్యం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో మంత్రముగ్ధులను చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల వరకు లక్ష్మీనగరంకు చెందిన కళా బృందం ఆధ్వర్యంలో సుందరకాండ -భజన జరగగా, మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన నూకల యజ్ఞసత్యనారాయణ శర్మ అనే వ్యక్తి భద్రాద్రి వైభవం - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5.30 గంటల నుండి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన రాజ్యలక్ష్మి సంగీత కచేరి ఆకట్టుకుంది. 6 గంటల నుండి 6.30 గంటల వరకు సింహాచలంకు చెందిన కళాబృందం ఆధ్వర్యంలో అభినందనీయం కార్యక్రమం, 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు మైదుకూరుకు చెందిన కే.సీ.హెచ్.నటరాజన్ అనే వ్యక్తి తబలా నవరాగ తరంగిణి కార్యక్రమం మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం 7.30 గంటల నుండి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన నండూరి శారద ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ప్రదర్శన ఆకట్టుకుంది. 8.30 గంటల నుండి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన శ్రీరామా నాట్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 9 గంటల నుండి 11 గంటల వరకు మహబూబ్‌నగర్‌కు చెందిన జనత సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి రామదాసు చరిత్ర - నాటక ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పరవశింపజేశాయి.

### బలరామవతార విశిష్టత

శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి " కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలువవడే బలరాముడు ప్రబలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగుళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని వేదపండితుల ఉవాచ.

## శ్రీరామావతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం నిజరూప అవ తారమైన శ్రీరామ వతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వా మి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండ పంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శ్రీరామవతార విశిష్టతను వివరించారు. లోక కంఠకులైన రావణ, కుంభ కర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన అల్లం కనకదుర్గ ఆధ్వర్యంలో వేదవ్యాస జననం - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్చ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి





**226 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
**ఇప్పటికీ 18,505 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వెల్లడి**

**ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ నకార్యాలయంలో అధికారులతో ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 211 కేంద్రాలు ప్రతిపాధించి మంగళవారం నాటికి 226కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 93కేంద్రాలలో కొనుగోలు జరిపినట్లు, ఇప్పటికి 18,505, 160మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి, సీఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంత మేర ఉన్నవి... చూడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ధాన్యం కొనుగోలును పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని, కొన్న ధాన్యాన్నినమోదులు పూర్తి చేసి వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓబీఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంత మేర సేకరించింది. ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, అదనపు ఆర్డీవో జయశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.